SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE
GIAYS
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీస్పెషాలిటీ సెంటర్
D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016. Ph : 9247011553
Email: srigayatriayurvedavskp@gmail.com

APTEL RNI NO: 62061/2015

వార్తావళి

తెలుగు దినపత్రిక

వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B,Sector-3, Ukkunagaram, Vizag-32
e*mail : bulusu333@gmail.com
Ph : 70320 34001, 85001 59006

విశాఖపట్నం : గురువారం 17 సెప్టెంబర్ 2020 ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం VAARTAVALI TELUGU DAILY పేజీలు : 8 రూ. 1.00 సంపుటి 5 సంచిక 208

కరోనా సంక్షోభంలో పలావ్ వండిన మోడీ ప్రభుత్వం

రాహుల్ గాంధీ విసుర్లు !

ఢిల్లీ: కరోనా వైరస్ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలు తీసుకున్న నిర్ణయాలపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. ప్రతిపక్ష నేతలు ప్రధాని మోడీని టార్గెట్ గా చేసుకుని తరచూ ఆరోపణాస్త్రాలను సంధిస్తున్నారు. కరోనా వ్యాప్తి చెందడాన్ని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నీ విఫలం అయ్యాయంటూ కాంగ్రెస్ సహా 22 ప్రతిపక్ష పార్టీల నేతలు తీవ్ర విమర్శలు కురిపిస్తున్నారు. ఏఐసీసీ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ ఈ సారి సెటైర్లతో చెలరేగిపోయారు. కరోనా సంక్షోభ సమయంలో బీజేపీ ప్రభుత్వం మాంఛి పలావ్ వండుతూ కాలక్షేపం చేసిందని రాహుల్ గాంధీ విమర్శలు కురిపించారు.

(మిగతా 8వ పేజీలో)

బాబుకు శిక్ష తప్పదు... జైలు జీవితమే మంత్రి కొడాలి

అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 16 : అమరావతి భూముల వ్యవహారంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై మంత్రి కొడాలి నాని మరోసారి ఫైర్ అయ్యారు. అమరావతిలో టీడీపీ నేతలు భూములు కొనుగోలు చేయడం ప్రీ-ప్లాన్డ్ వ్యవహారమే అని ఆరోపించారు. అమరావతిలో రాజధాని ఏర్పాటు గురించి టీడీపీ నేతలకు ముందే చెప్పి... అక్కడ వారితో భూములు కొనుగోలు చేయించారని ఆరోపించారు. అమాయక రైతులను రాజధాని పేరుతో మోసం చేసి కేవలం రూ.25లక్షలకే ఎకరా చొప్పున కొనుగోలు చేశారని ఆరోపించారు.

అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్..

అమరావతిలో టీడీపీ నేతలు రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని... కోట్లు గడించారని కొడాలి నాని మండిపడ్డారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి అమరావతిలో భూకుంభకోణం జరిగిందని చెప్పుతే ఉన్నామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే భూకుంభకోణంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీ, సిట్‌లను నియమించారని గుర్తుచేశారు. అమరావతి భూ కుంభకోణంపై నిజాలను గిగ్గు తేల్చేందుకు సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రాన్ని కోరామన్నారు.

కోట్లు చెల్లించి 'స్టే'లు... కరోనా పరిస్థితులు లేదా దేశవ్యాప్తంగా అనేక కేసులతో సీబీఐ తలముకనలైన కారణంగా అమరావతి భూకుంభకోణంపై దర్యాప్తుకు కేంద్రం నిర్ణయంలో జాప్యం జరుగుతోందన్నారు. దీంతో ముఖ్యమంత్రి జగన్ ఏసీబీ దర్యాప్తుకు ఆదేశించారని చెప్పారు.

(మిగతా 8వ పేజీలో)

వార్డు సచివాలయ ఉద్యోగాల భర్తీపై వీడియో కాన్ఫెరెన్స్

అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 16 : తాడేపల్లి పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం నుంచి గ్రామ, వార్డు సచివాలయాల పోస్టుల భర్తీపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మంత్రులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫెరెన్స్‌లో పాల్గొన్న పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ గోపాలకృష్ణ ద్వివేది, పీఆర్ కమిషనర్ గిరిజాశంకర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ శ్యామలరావు, కమిషనర్ విజయ్ కుమార్, డిఐజి రాజశేఖర్ బాబు, సెర్ప్ సిఇఒ పి.రాజాబాబు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫెరెన్స్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహిస్తున్న పరీక్షల ఏర్పాటుపై వివరాలను మంత్రులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, శ్రీ బొత్స సత్యనారాయణలు వివరించారు. పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి దిశా నిర్దేశాల ప్రకారం రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, అవినీతిరహితంగా వారి గుమ్మం వద్దకే అందచేయటానికి గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ, గ్రామ/వార్డు వాలంటీర్ల వ్యవస్థలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గత ఏడాది అక్టోబర్ 2 నుంచి అమలులోకి వచ్చిన గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ తన సేవల ద్వారా జాతీయ, అంతర్జాతీయ మన్ననలు అందుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 11,162 గ్రామ సచివాలయాలను, 3786 వార్డు సచివాలయాలు పనిచేస్తున్నాయి. గత ఏడాది ప్రభుత్వం మొత్తం 1,26,728 ఉద్యోగాలకు పోటీ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, విజయవంతగా నిర్వహించింది. మొదటి విడత నిర్వహించిన పరీక్షల ద్వారా 1,10,520 ఉద్యోగాలను భర్తీ చేసింది. ఇంకా గ్రామ, వార్డు సచివాలయాల్లో 13 శాఖల్లో 16,208 ఖాళీ పోస్టులు మిగిలిపోయాయి. వీటి భర్తీ కోసం జనవరి 10, 2020 న నోటిఫికేషన్ జారీ చేశాం. ఇందులో గ్రామ సచివాలయ పోస్టులు14,062 కాగా వార్డు సచివాలయ పోస్టులు 2,146 వున్నాయి. ఈ పోస్టుల కోసం 10,56,931 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఖాళీల భర్తీ కోసం ఈనెల 20 నుంచి 26వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నాం.

(మిగతా 8వ పేజీలో)

సామాజిక, ఆర్థిక అభివృద్ధికి విద్య విశ్వజనీకరణ కీలకం

విజయవాడ, వార్తావళి, సెప్టెంబర్ 16 : విద్య విశ్వజనీకరణ దేశ సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి కీలకమని కేంద్ర ప్రభుత్వ రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో, విజయవాడ అదనపు డైరెక్టర్ జనరల్ డి.మురళి మోహన్, అన్నారు. ఈరోజు ఆర్ఓబి, విజయవాడ, ఆర్ఎన్‌యు, ఎఐఆర్ విశాఖపట్నం నిర్వహించిన జాతీయ వెబినార్‌లో మాట్లాడుతూ శాస్త్రీయ పురోగతి, సాంస్కృతిక సమైక్యత విద్యారంగంలో ముఖ్య మైనవని ఆయన అన్నారు. 2040 నాటికి ప్రపంచ అవసరాలను తీర్చడానికి విద్యా ప్రమాణాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా కొత్త విద్యా విధానం గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టి పెట్టినట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ డి.ప్రసాదరావు ముఖ్య ఉపన్యాసం చేస్తూ అన్నారు. ఈ విధానం సౌలభ్యాన్ని సులభతరం చేస్తుందని ప్రొఫెసర్ పేర్కొన్నారు. 9 వ తరగతి నుండి బహుళ ప్రవేశాలకు అవకాశం కల్పిస్తూ దశలవారీగా గ్రేడెడ్ పద్ధతిని నూతన విద్యా విధానం దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. 1992లో జిడిపిలో 4.42 శాతం విద్య కోసం ఖర్చు చేసారని, రాబోయే సంవత్సరాల్లో జిడిపిలో 6 శాతం ఈ విధానం లక్ష్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరో ముఖ్య వక్త కె. కృష్ణమూర్తి మాట్లాడుతూ,కరోనా మహమ్మారి పరిస్థితుల్లో ఆర్థిక పరిస్థితులను తీర్చడానికి, పర్చువల్ రియాలిటీ వైపు నేషన్ డిజిటలైజేషన్ వైపు పయనిస్తున్నందున యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. పాఠశాలలు, ఉన్నత విద్య మరియు త్రి భాషా సూత్రం ప్రపంచ మరియు సూపర్ శక్తిని లక్ష్యంగా చేసుకున్న ప్రధానమంత్రి దృష్టి పత్రం ఎన్ఇపి అని ఆయన అన్నారు. ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవటానికి ఆరోగ్య, విద్యా రంగాలకు ఎక్కువ నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని కృష్ణమూర్తి అభిప్రాయపడ్డారు. రీజినల్ అవుట్ రీచ్ బ్యూరో అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శ్రీనివాస మహేష్, నెల్లూరు క్షేత్ర ప్రచార అధికారి బి.శాంతి ప్రసాద్, ఐ అండ్ బి అధికారులు వెబ్‌నార్‌లో పాల్గొన్నారు.

పాఠకులకు విజ్ఞప్తి

www.vaartavali.com వెబ్‌సైట్‌లో వార్తావళి దినపత్రిక ఇంటర్నెట్ పేపర్ వస్తుందని చెప్పడానికి వార్తావళి దినపత్రిక యాజమాన్యం తెలియపరుస్తున్నది. ఈ అవకాశాన్ని పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాము.

సెలవు కోరుతున్న రాజ్యసభ ఎంపీలు

ఢిల్లీ : సామాన్యుడి నుంచి సెలబ్రిటీల వరకు ఎవరిని వదలకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తున్న కరోనా సెగ పార్లమెంట్‌కు కూడా గట్టిగానే తగిలింది. ఇప్పటికే 25 మంది ఎంపీలు సహా 50 మంది సిబ్బందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావడం అలజడి రేపింది. కాగా సెప్టెంబర్ 12న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలకు ముందే లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు కరోనా పరీక్షలు నిర్వహించగా 17 మంది లోక్‌సభ, 8 మంది రాజ్యసభ ఎంపీలకు వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సహా 14 మంది రాజ్యసభ ఎంపీలు తమకు సెలవులు కావాలంటూ దరఖాస్తు చేసుకోవడం ఆసక్తి కలిగించింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసే వరకు తమకు సెలవులు ఇవ్వాలంటూ ఎంపీలు తమ దరఖాస్తులో కోరారు. కాగా కోవిడ్-19 విస్తృతంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాజ్యసభ ఎంపీలు సెలవులు కోరినట్లు సమాచారం. కాగా కరోనా బారిన పడినవారిలో బీజేపీకి చెందినవారు అత్యధికంగా 12 మంది ఎంపీలుండగా.. వైఎస్సార్‌సీపీ నుంచి అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, శివసేన, డీఎంకే, ఆర్ఎల్‌పీ తదితర పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు ఉన్నారు. కోవిడ్ 19 పాజిటివ్‌గా తేలిన ఎంపీలు కొందరు క్వారంటైన్‌లో ఉండగా.. మరికొందరు ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.

విలేకరులు కావలెను

'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు పశ్చిమగోదావరి, అనంతపురం, విశాఖ పశ్చిమం, తూర్పు, పాడేరు, అరకు ప్రాంతాల్లో నియోజకవర్గాల వారీగా జిల్లా ఇన్‌చార్జ్‌లుగా కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

7032034001, 8500159006

భారత్‌లోనూ ఆక్స్‌ఫర్డ్ టీకా ట్రయల్స్ పునఃప్రారంభం! అనుమతించిన డీసీజీఐ

ఢిల్లీ: భారత్‌లోనూ ఆక్స్‌ఫర్డ్ వ్యాక్సిన్ క్లినికల్ ట్రయల్స్ తిరిగి ప్రారంభించేందుకు 'డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా' (డీసీజీఐ) డా.వి.జి.సోమానీ అనుమతించారు. రెండు, మూడో దశ ప్రయోగాల కోసం రిక్రూట్‌మెంట్‌ను నిలిపివేయాలన్న ఆదేశాలనూ వెనక్కి తీసుకున్నారు. అయితే, అత్యంత జాగ్రత్తతో ఈ ట్రయల్స్‌ను కొనసాగించాలని ఆదేశించారు. స్క్రీనింగ్ దశలోనే అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఏవైనా దుష్ప్రభావాలు తలెత్తితే వాటిపై లోతుగా అధ్యయనం చేయాలని ఈ ప్రయోగాలను పర్యవేక్షిస్తున్న సీరం ఇన్‌స్టిట్యూట్‌ను ఆదేశించారు. అనుకోని అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఇవ్వాల్సిన మందుల జాబితాతో పాటు ఇతర చికిత్సా నిబంధనలను డీసీజీఐ కార్యాలయానికి సమర్పించాలని కోరారు.బ్రిటన్‌కు చెందిన 'దేటా అండ్ సేఫ్టీ మానిటరింగ్ బోర్డ్(డీఎస్ఎంబీ)తో పాటు భారత్ డీఎస్ఎంబీ కూడా టీకా ప్రయోగాల పునఃప్రారంభానికి సిఫార్సు చేయడంతో డీసీజీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఆక్స్‌ఫర్డ్ టీకా సురక్షితమేనని మెడిసిన్స్ హెల్త్ రెగ్యులేటరీ అథారిటీ(ఎంహెచ్ఆర్ఏ) తేల్చడంతో బ్రిటన్‌లో క్లినికల్స్ ట్రయల్స్‌ని పునఃప్రారంభించారు. వారి సిఫార్సుల ఆధారంగా సీరం ఇన్‌స్టిట్యూట్ సైతం డీసీజీఐకి వాలంటీర్లకు సంబంధించిన సమాచారంతో పాటు, ప్రయోగాల్లో అనుసరిస్తున్న విధానాలు, తీసుకుంటున్న జాగ్రత్తల్ని పునఃసమీక్షించి పంపించింది. అదనపు భద్రతా పర్యవేక్షణకు సంబంధించిన వివరాలను అందజేసింది. అనుకోని దుష్ప్రభావాలు తలెత్తితే అనుసరించనున్న నియమాలనూ జత చేసింది. వ్యాక్సిన్ ఇచ్చిన తర్వాత వారం రోజుల పాటు వాలంటీర్‌పై ఎలాంటి పరిశీలన కొనసాగుతుందో పూర్తి వివరాలతో సమర్పించింది. బ్రిటన్, ఇండియా డీఎస్ఎంబీ సిఫార్సులతో పాటు.. సీరం ఇన్‌స్టిట్యూట్ సమర్పించిన వివరాల్ని పరిగణనలోకి తీసుకొని క్లినికల్ ట్రయల్స్ పునఃప్రారంభానికి అనుమతించినట్లు డీసీజీఐ సోమానీ తెలిపారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో కలిసి ఆస్ట్రాజెనెకా రూపొందిస్తున్న ఈ వ్యాక్సిన్‌ను బ్రిటన్‌లో చేయించుకున్న ఓ వాలంటీరులో ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో ప్రయోగాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. బ్రిటిష్ రెగ్యులేటర్స్ నుంచి అన్ని అనుమతులూ రావడంతో బ్రిటన్‌లో శనివారం తిరిగి ప్రయోగాలు ప్రారంభమయ్యాయి. తాజాగా అన్ని నివేదికల్ని పరిశీలించిన డీసీజీఐ భారత్‌లోనూ ప్రయోగాల ప్రారంభానికి పచ్చజెండా ఊపింది.

ఏపీలో త్రిపుర మోడల్ అమలు చేస్తున్న బీజేపీ

ఆలయాల్లో ఘటనల కారణమిదే - పేర్ని వ్యాఖ్యలు

అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 16 : ఏపీ దేవాలయాల్లో అవాంఛనీయ ఘటనలు పెరిగిపోతున్నాయి. అంతర్వేది ఘటనలో రథం దగ్ధం కావడానికి ముందు పలు దేవాలయాల్లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నా ప్రభుత్వం వాటిని సీరియస్‌గా తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. దీంతో తాజాగా అంతర్వేది ఘటన తర్వాత సీబీఐ దర్యాప్తు వరకూ వెళ్లాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు ఈ ఘటనల వెనుక కారణం బీజేపీయే అని వైసీపీ సర్కారు ఆరోపిస్తోంది. గవర్నర్‌తో భేటీ కానున్న సోము వీర్రాజు- అంతర్వేది సహా ఇతర అంశాలపై ఫిర్యాదు... ఏపీ దేవాలయాల్లో జరుగుతున్న వరుస ఘటనల వెనుక బీజేపీయే ఉందని ఏపీ మంత్రులు ఆరోపిస్తున్నారు. గతంలో త్రిపురలోనూ కమ్యూనిస్టు ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఘటనలే జరిగాయని, ఆ తర్వాత అక్కడ బీజేపీ అధికారంలోకి వచ్చిందని రవాణామంత్రి పేర్నినాని గుర్తుచేశారు. అప్పట్లో అక్కడ బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న సునీల్ దియోధర్ ఇప్పుడు ఏపీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారని ఆయన తెలిపారు. దీంతో త్రిపుర మోడల్‌ను బీజేపీ ఏపీలోనూ అమలు చేస్తోందనే భావన కలుగుతోందన్నారు. రాజకీయ వార్తల కోసం గతంలో త్రిపురలో బీజేపీ హిందూ ఓట్లను సమీకరించడం ద్వారా అధికారంలోకి వచ్చిందని, కానీ దోషులను మాత్రం ఇప్పటివరకూ పట్టుకోలేకపోయిందని మంత్రి పేర్నినాని గుర్తుచేశారు. ఇప్పుడు ఏపీలోనూ అదే జరుగుతున్నట్లు ఉందన్నారు. చివరకు ఏమవుతుందో చూడాలి అంటూ పేర్నినాని చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి.

పట్టాలెక్కనున్న మరో 40 రైళ్లు

ఢిల్లీ: భారత రైల్వేశాఖ ప్రయాణికులకు మరో శుభవార్త అందించింది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా మరిన్ని కొత్త రైళ్లను నడిపేందుకు సిద్ధమైంది. కొత్త మరో 40 సమాంతర రైళ్ల(క్లోన్ ట్రైన్స్) నడపనున్నట్లు ప్రకటించింది. ఇవి ఈ నెల 21 నుంచి పట్టాలెక్కనున్నాయి. రైల్వే శాఖ నిర్దేశించిన సమయంలో ఇవి పరుగులు పెట్టనున్నాయి. వీటిలో ప్రయాణించాలంటే ముందుగా రిజర్వేషన్ తప్పనిసరి. తక్కువ స్టాపుల్లో ఆపడం వీటి ప్రత్యేకత. ఇప్పటికే సెప్టెంబర్ 12 నుంచి రైల్వేశాఖ 80 ప్రత్యేక రైళ్లను నడుపుతున్న విషయం తెలిసిందే. తాజాగా వీటికి అదనంగా మరో 40 సమాంతర రైళ్లను నడుపనున్నారు. ఈ కొత్త రైళ్లతో తెలుగు రాష్ట్రాల ప్రజలకు కూడా ప్రయోజనం కలగనుంది. వీటిల్లో బెంగళూరు నుంచి దనాపూర్, దనాపూర్ నుంచి బెంగళూరు వెళ్లే రైళ్లు విజయవాడ, వరంగల్ స్టేషన్లలో ఆగనున్నాయి. అలాగే సికింద్రాబాద్ నుంచి దనాపూర్, దనాపూర్ నుంచి సికింద్రాబాద్‌కూ ఈ క్లోన్ రైళ్లు నడవనున్నాయి. ఇవి బలార్షా, నాగ్‌పూర్, జబల్‌పూర్, ప్రయాగ్‌రాజ్ మీదుగా వెళ్లనున్నాయి.

త్వరలో 'వార్తావళి' తెలుగు దినపత్రిక యూ ట్యూబ్ చానల్ ప్రారంభమవుతుంది. ఎపిలో వివిధ జిల్లాల్లో, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావలెను.
యూ ట్యూబ్ చానల్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.
bulusu333@gmail.com
మెయిల్‌కి తమ బయోడాటా పంపించగలరు. 8500159006 నెంబరుకు సంప్రదించగలరు
YouTube

జాతీయం-అంతర్జాతీయం

దిల్లీ అసెంబ్లీకి ఆగ్రహం తెప్పించిన ఫేస్‌బుక్

దిల్లీ: దేశ రాజధానిలో జరిగిన అల్లర్ల ఘటనకు సంబంధించిన విచారణలో భాగంగా దిల్లీ అసెంబ్లీకి చెందిన 'శాంతి, సామరస్య' కమిటీ ముందు హాజరుకాకుండా ఫేస్‌బుక్ అధికారులు దాటవేసి, ఆగ్రహానికి గురయ్యారు. తాము ఇప్పటికే పార్లమెంటరీ ప్యానెల్ ఎదుట హాజరయ్యామని, ఈ అంశం కేంద్రం పరిధిలోనిదంటూ ఇచ్చిన సమాధానం కమిటీని సమ్మెరపరిచింది. కాగా, ఈ వ్యవహారంపై తాము సామాజిక మాధ్యమ సంస్థకు తుది హెచ్చరిక జారీ చేస్తున్నామని వెల్లడించింది. విద్వేషపూరిత, అభ్యంతరకర పోస్టుల విషయంలో ఫేస్‌బుక్ చూసీ చూడనట్లు వదిలేస్తోందంటూ దిల్లీ అసెంబ్లీ ఇటీవల ఫేస్‌బుక్‌కు సమన్లు జారీచేసింది. ఈ విచారణ కమిటీకి ఎమ్మెల్యే రాఘవ్ చద్దా నేతృత్వం వహిస్తున్నారు. దీనికి సంబంధించి ఫేస్‌బుక్ ఇండియా కమిటీకి రాతపూర్వక సమాధానం ఇచ్చింది. 'ఈ అంశం కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తుంది. ఇప్పటికే మేము పార్లమెంట్ కమిటీ ముందు హాజరయ్యాం. మీరు పంపిన నోటీసులను వ్యతిరేకిస్తున్నాం. వాటిని వెనక్కి తీసుకోవాలని అభ్యర్థిస్తున్నాం' అని పేర్కొంది. ఫేస్‌బుక్ స్పందనను కమిటీ తీవ్రంగా పరిగణించింది. సభ్యులు దాన్ని అవమానకరంగా, ధిక్కరణగా భావించారు. 'ఇది దిల్లీకి సంబంధించిన విషయం. ఈ అంశం కమిటీ పరిధిలోనిది కాదని ఫేస్‌బుక్ ఎలా చెప్పగలరు. సంస్థ ప్రకటన ఆమోదయోగ్యం కాదు. పార్లమెంట్‌కు సంబంధం లేకుండా రాష్ట్ర అసెంబ్లీ స్వతంత్రంగా పనిచేస్తుంది. దిల్లీ అల్లర్ల ఘటనలో మీ పాత్రను బయటపడకుండా దాచేందుకే మీరు హాజరుకాలేదు' అని కమిటీ మండిపడింది. అలాగే సంస్థ దురదృష్టకరమైన, అస్పష్టమైన, దాటవేసే సమాధానం ఇచ్చిందని కమిటీ సభ్యుడు ఒకరు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాఘవ్ మాట్లాడుతూ..కొన్నిగా మరోసారి సమన్లు పంపే అంతాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఈసారి కూడా హాజరుకాకపోతే బలవంతంగా రప్పించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈశాన్య దిల్లీలో మత కలహాలు చోటు చేసుకోగా ఆ అల్లర్లలో 53 మంది మరణించారు. 400 మంది గాయపడ్డారు. అయితే ఆ కలహాలను తీవ్రతరం చేసేలా ఫేస్‌బుక్ సహకరించిందని, విద్వేష పూరిత ప్రసంగాలను చూసీచూడనట్లు వదిలేసిందని ఆగస్టు 31న జరిగిన విచారణలో కమిటీ తేల్చింది. ఈ క్రమంలో అందిన ఫిర్యాదుల ఆధారంగా, విచారణ చేపట్టి ఫేస్‌బుక్ ఉపాధ్యక్షుడికి సమన్లు జారీచేసింది.

గ్యాంగ్‌స్టర్ దూబే ఆత్మ : ప్రతీకారం తప్పదు!

కాన్పూర్ : గ్యాంగ్‌స్టర్ వికాస్ దూబే పోలీసు కాల్పుల్లో హతమై రెండు నెలలు పూర్తి కావస్తున్నా ఉత్తరప్రదేశ్, బిక్రూ గ్రామ ప్రజలు మాత్రం భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. ఒంటరిగా సంచరించాలన్నా ..ఆకు కదిలినా దూబే ఆత్మ వచ్చినట్టు గజగజ వణికిపోతున్నారు. రాత్రి అయిందంటే ఇళ్లలోకి వెళ్లి, తాళాలు వేసుకుని మరీ బతుకుజీవుడా అంటూ కాలం గడుపుతున్నారు. దూబే ఎన్‌కౌంటర్ తర్వాత బిక్రూ గ్రామ ప్రజలను తుపాకీ మోతల బీభత్సం ఇంకా వెంటాడుతోంది. వికాస్ భయ్యా దెయ్యమై తిరుగుతున్నాడని భ్రమపడుతున్నారు. దూబే ఆత్మ ప్రతీకారం తీర్చుకోవడం భాయమం టున్నారు. ఇప్పటికీ కూడా తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇది అందరికీ తెలుసు కానీ దీని గురించి ఎవరూ మాట్లాడరు(ఆజీ బీ గోలియాం కి ఆవాజీ సునాయీ దేతి హై. సబ్ జాన్తే హై.. పర్ బోల్తా కోయి నహీ) అని గ్రామస్తులు ఆందోళనతో చెబుతున్నారు. కొంతమంది వికాస్ దెయ్యాన్ని కూడా చూశారంటూ పేరు చెప్పడానికి ఇష్టపడిన ఒక యువకుడు తెలిపాడు. భయ్యా ప్రభుత్వం కాల్చివేసిన ఇంటి శిథిలాల మీద కూర్చుని ఉండటం చూశానని మరికరు తెలిపారు. ఆకర్ష కూర్చుని నవ్వుతూ ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నట్లుగా అనిపిస్తోంది. తన మరణానికి అతడు (దూబే) ప్రతీకారం తీర్చుకుంటాడని తమకు ఖచ్చితంగా తెలుసని గ్రామానికి చెందిన మరో వృద్ధుడు చెప్పారు. అంతేకాదు అప్పుడప్పుడు ఆ ఇంటినుంచి మాటలు, మధ్య మధ్యలో నవ్వులు వినిపిస్తున్నాయని కాల్చివేసిన దూబే ఇంటి సమీపంలో నివసిస్తున్న మరో మహిళ పేర్కొంది.

11 రోజులుగా స్ట్రెచర్ మీదే : అస్థిపంజరంలా

ఇందోర్: మధ్యప్రదేశ్‌లోని ఇందోర్‌లో దారుణం చోటు చేసుకుంది. నగరంలోని అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఘోరంగా కుళ్లిపోయి, దయనీయ స్థితిలో మృతదేహం పడి ఉన్న వైనం వెలుగులోకి వచ్చింది. మహారాజా యశ్వంతరావు ఆసుపత్రి మార్చురీలోని స్ట్రెచర్ మీద దాదాపు అస్థిపంజరంలా మారిన డెడ్ బాడీ అక్కడి వారిని షాక్ కు గురిచేసింది. వివరాలను పరిశీలిస్తే..గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం గత 11 రోజులుగా అక్కడ పడి ఉంది. కుళ్లి కంపుకొడుతున్నాసిబ్బంది పట్టించుకోలేదు. వివరికి అస్థిపంజరంలా మారి భయం గొల్పుతూ ఉండటంతో ఆసుపత్రిలోని ఇతరులు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగు చూసింది. సోషల్ మీడియాలో దీనికి సంబంధిన ఫోటో వైరల్ అయింది. అయితే అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో, ఎట్లైనా ఎన్జీవో, లేదా ఇందోర్‌కు చెందిన పౌర సంస్థ కోసం వస్తుందని ఎదురుచూస్తున్నామని అందుకే అలా స్ట్రెచర్ మీదే ఉంచినట్లు ఆసుపత్రి సిబ్బంది వెల్లడించారు.దీనిపై దర్యాప్తు ప్రారంభిస్తామని, బాధ్యులైన వారికి నోటీసులు ఇవ్వనున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీఎన్ ఠాకూర్ తెలిపారు. రోజూ సుమారు 16-17మృతదేహాలు వస్తాయనీ, జిల్లాలో కరోనాతో ఈ సంఖ్య రెట్టింపు అయిందని తెలిపారు. దీంతో మార్చురీపై భారం పెరిగిందనీ, స్ట్రీజర్ల సంఖ్య పెంచాలని ప్రభుత్వాన్ని ఇప్పటికే కోరామని ఆయన చెప్పారు. కాగా ఒకదానికి బదులుగా మరో మృతదేహన్ని అప్పగించిన వైనం ఇదీవల కలకలం రేపింది. ఆసుపత్రి తీవ్ర నిర్లక్ష్యంతో తమ కుమారుడి బదులుగా వేరే బాడీని అప్పగించిందంటూ ఆ కుటుంబం ఆసుపత్రిపై ఫిర్యాదు చేసింది.

సైన్యం శీతాకాలం కోసం..

లేహ్: త్వరలో ప్రారంభం కానున్న సుదీర్ఘ శీతాకాలంలో ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా భారత సైన్యం సిద్ధమవుతోంది. చైనాతో సరిహద్దు వివాదాలు పెరిగిపోతున్న సమయాన లద్దాఖ్ ప్రాంతంలో సదా సంసిద్ధం గా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. శీతాకాలంలో లద్దాఖ్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు చేరుకుంటాయి. నెలలపాటు లడఖ్‌కు దేశంలోని ఇతర ప్రాంతాలతో రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుంటుంది. ఈ నేపథ్యంలో ఆర్మీకి అవసరమైన అన్ని వస్తువులను ఫార్వార్డ్ పోస్టుల వద్దకు చేరుస్తున్నట్లు మేజర్ జనరల్ అరవింద్ కపూర్ చెప్పారు. చలికాలం గడిపేందుకు కావాల్సిన సరుకులు, ఇంధనం, ఆయుధాలు, మందుగుండు, టెంట్లు, ఉన్ని దుస్తులు, హీటర్లు, ఆహార పదార్థాలన్నింటినీ సరిపడా అందుబాటులో ఉంచామన్నారు. దేశీయంగా తయారైన ఆర్మిటెంట్లు మైనస్ 20 డిగ్రీల ఉష్ణోగ్రతను, హై ఆల్టిట్యూడ్ టెంట్లు మైనస్ 40- 50 డిగ్రీల ఉష్ణోగ్రతను తట్టుకుంటాయన్నారు. లద్దాఖ్ ప్రాంతం గుండా రెండు ప్రధాన రహదారులు(మనాలీ-లేహ్, జమ్ము-శ్రీనగర్-లేహ్) పోతుంటాయి. గతంలో చలికాలం రాగానే ఈ రెండు మార్గాలు దాదాపు 6 నెలలు మూతపడేవి. కానీ ప్రస్తుతం మౌలికసదుపాయాలు మెరుగుపరిచి ఈ సమయాన్ని 4నెలలకు తగ్గించినట్లు కపూర్ చెప్పారు. అటల్ టన్నెల్, దార్చా- నీము- పదమ్ రహదారి అందుబాటులోకి వస్తే ఇక లద్దాఖ్‌కు సంవత్సరం పొడుగునా రవాణా సౌకర్యం ఉంటుందని వివరించారు.

కరోనా విలయం: 50లక్షలు దాటిన కేసులు!

24గంటల్లో 90వేల కేసులు, 1290 మంది మృతి

దిల్లీ: భారత్‌లో కరోనా వైరస్ మహమ్మారి ఉద్ధృతి కొనసాగుతూనే ఉంది. నిన్న దేశవ్యాప్తంగా 11,16,842 కొవిడ్ నిర్ధారణ పరీక్షలు చేయగా వీటిలో 90,122 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. దీంతో బుధవారం నాటికి దేశంలో కరోనా కేసుల సంఖ్య 50,20,359కు చేరినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. వీరిలో ఇప్పటికే 39లక్షల మంది కోలుకోగా మరో 9లక్షల 95వేల క్రియాశీల కేసులు ఉన్నట్లు తెలిపింది. నిన్న ఒక్కరోజే అత్యధికంగా 82వేల మంది కోలుకున్నారు. ఇక దేశంలో కరోనా మరణాల సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. ఒక్కరోజులో 1290 మంది కరోనా రోగులు ప్రాణాలు కోల్పోయారు. 24గంటల వ్యవధిలో ఇన్ని మరణాలు సంభవించడం ఇదే తొలిసారి. కాగా, రోజువారీ మరణాలు 1200దాటడం ఇది మూడోసారి. దీంతో దేశంలో ఇప్పటివరకు కరోనా సోకి మృతిచెందిన వారిసంఖ్య 82,066కి చేరింది. అయితే, కొవిడ్-19తో మరణిస్తున్న వారిలో దాదాపు 70శాతానికి పైగా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారేనని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టంచేస్తోంది. ప్రస్తుతం దేశంలో కరోనా బాధితుల రికవరీ రేటు 78.5శాతానికి చేరడం ఉపశమనం కలిగించే విషయం. అయితే, మరణాల రేటు మాత్రం 1.63శాతంగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. ఇక దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 5కోట్ల 94లక్షల శాంపిళ్లకు కొవిడ్ టెస్టులు పూర్తిచేసినట్లు భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) వెల్లడించింది. ఇదిలాఉంటే, ప్రపంచంలో కరోనా వైరస్ అధిక శీఘ్రత ఉన్న అమెరికాలో ఇప్పటికే 66లక్షల కేసులు బయటపడగా వీరిలో లక్షా 95వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక భారత్‌లో ప్రస్తుతం పాజిటివ్ కేసుల సంఖ్య 50లక్షలు దాటింది. కరోనా మరణాలు అత్యధికంగా అమెరికాలో చోటుచేసుకోగా బ్రెజిల్‌లో లక్షా33వేలు, భారత్‌లో 82వేల మరణాలు సంభవించాయి.

నిజంగా అమెరికాలో ఆ పరిస్థితి ఉందా?

వాషింగ్టన్: అక్టోబర్ సర్‌ప్రైజ్.. ఈ మధ్య కాలంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నోట వినబడుతున్న మాట. అక్టోబర్‌లో అమెరికన్లకు కరోనాకు వ్యాక్సిన్ ఇస్తాడన్నది దీని అర్థం. ఈ ఒక్క వాక్కితో తనను రెండోసారి అధ్యక్ష పీఠంపై కూర్చోబెడుతుందన్నది ట్రంప్ ఆశ. మరి నిజంగా అమెరికాలో ఆ పరిస్థితి ఉందా? కరోనా అమెరికాను ఆరోగ్యపరంగా, ఆర్థికంగా ఎంత దెబ్బ తీసింది? ప్రజలు ట్రంప్ తీసుకున్న చర్యలను హర్షిస్తారా? లేక బుద్ధి చెబుతారా? కరోనా చుట్టు తిరుగుతున్న అమెరికా ఎన్నికలు చివరికి ఎలాంటి ముగింపు పలుకుతాయి? అక్టోబర్ సర్‌ప్రైజ్‌గా మిగులుతుందా? లేక ట్రాజెడీగా మారుతుందా?

అమెరికా ఎన్నికలపై కరోనా బలంగా ప్రభావం చూపిస్తోందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చే అమెరికాలో ఉగ్రవాదం కంటే కరోనానే ఎక్కువ ప్రమాదమన్న భావన వచ్చింది. దాదాపు 70లక్షల కరోనా కేసులు, 2 లక్షల మరణాలతో అమెరికా అతలాకుతలమయింది. ముఖ్యంగా ఈస్ట్ కోస్టును అయితే కరోనా భారీగా దెబ్బతీసింది. కరోనాను అరికట్టడంలో ట్రంప్ సర్కారుపై చాలా మంది అమెరికన్లకు వీకల్దాక కోపముంది. ముఖ్యంగా ఈస్ట్ కోస్ట్‌లో న్యూయార్క్‌తో పాటు చాలా రాష్ట్రాల్లో కరోనా కరాళ నృత్యం చేసింది. దాదాపు ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యేలా ప్రభావం చూపింది. ఆరోగ్య పరంగా, ఆర్థికపరంగా సగటు అమెరికన్‌ను వణికించింది కరోనానే. అందుకే ఉగ్రవాదం కంటే పెద్ద ప్రమాదకారిగా కరోనాను చిత్రీకరించారు అమెరికన్లు. యూరోపియన్ దేశాల్లో కరోనాను కట్టడి చేసినట్టుగా అమెరికాలో ట్రంప్ వైరస్‌ను నియంత్రించలేక పోయారన్న విమర్శలున్నాయి.

ప్రభుత్వానికి కమల్ పది ప్రశ్నలు

చెన్నై: అధికారాన్ని కాపాడుకోవడమే ప్రాతిపదికగా, ప్రజాసంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పార్టీ అధినేతగా తన బాధ్యతను నెరవేర్చేందుకు ప్రభుత్వం ముందు ప్రశ్నలు పెడుతున్నానని మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధ్యక్షులు, నటుడు కమలహాసన్ అన్నారు. ప్రజాప్రయోజనాలను అతిక్రమిస్తూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రకటన విడుదల చేస్తున్నానని చెప్పారు. ఆ ప్రకటనలోని వివరాలు.. విద్యను రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా మార్చునకు ప్రయత్నాలు చేయకుండా, నీట్ రద్దుకు ఉన్న అవకాశాలను అందివచ్చుకుని కేంద్రప్రభుత్వాన్ని దారికెచ్చుకోలేదు. నీట్ పరీక్షకు సరైన శిక్షణావకాశాలను కల్పించకుండా ఎంతమంది విద్యార్థుల ప్రాణాలను బలిగొంటారు. నష్టపరిహారేతో సమస్యను కప్పివుచ్చాలని చూస్తున్నారా, జీవనాధారం కోల్పోయి అందే ఆర్థికసహాయం రైతన్నకు చెందకుండా దారిమళ్లింది. ప్రభుత్వం తన అవినీతిని కరోనా కాలంలో కూడా చాటుకోవడం న్యాయమా, ఆన్‌లైన్ విద్యాబోధనకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యానికి పాల్పడింది. ఆన్‌లైన్ విద్యాబోధనను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఏమి చేస్తుంది ? కరోనా కట్టడికి ముందు జాగ్రత్తలు తీసుకోకుండా చేతులు దులుపేసుకున్నారు. జీవనాధారం కోల్పోయిన ప్రజలకు ఏమి సమాధానం చెబుతారు ? కరోనా కష్టకాలంలో ఎనిమిది లేన్ల రోడ్డు కోసం ఎందుకు తహతహలాడుతున్నారు? రుతుపవనాలు, తుపాన్ల కాలంలో నష్టపోయేది మత్స్యకారులే. వారి వృత్తి రక్షణకు తీసుకున్న చర్యలు ఏమిటి ? చరిత్రలో ఎన్నడూ ఎరుగని ఆర్థిక దుర్భర పరిస్థితుల నుంచి గట్టెక్కేందుకు, ఉద్యోగావకాశాల మెరుగుకు ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేశారు ? కేంద్ర ప్రభుత్వం నుంచి జీఎస్టీ వాటా పొందడంలో ఉదాసీనత ఎందుకు, ఒత్తిడి చేసేందుకు వెనకడుగు ఎందుకు ? ఈ అమ్మ ప్రభుత్వం టాస్మాక్‌లను మూసివేయడాన్ని ఎవుడు ప్రారంభిస్తారు ? ఈ రుతుపవనాల కాలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చేపట్టిన చర్యలు ఏమిటి ? ప్రజల తరపున ప్రజల్లో ఒకడిగా అడిగిన ఈ పది ప్రశ్నలకు ప్రభుత్వం వద్ద సమాధానం ఉందా అని ఆ ప్రకటనలో కమల్ పేర్కొన్నారు.

విష ప్రయోగం నుంచి కోలుకుని...

బెర్లిన్: విష ప్రయోగానికి గురైన రష్యా విపక్ష నేత అవినీతి వ్యతిరేక సంస్థ వ్యవస్థాపకుడు అలెక్సీ నావల్నీ కోలుకుంటున్నారు. ఆయన ప్రస్తుతం జర్మనీలోని బెర్లిన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆస్పత్రి బెడ్‌పై ఉన్న తన ఫోటోని ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆగస్ట్ 20న సైబీరియా నుంచి బెర్లిన్ వస్తుండగా నావల్నీ తీవ్ర అస్వస్థతకు గురి అయ్యారు. దీంతో ఆయనను మార్గమధ్యలో జర్మనీలో విమానాన్ని అత్యవసరంగా దింపి ఆస్పత్రికి తరలించారు. వెంటిలేటర్ సాయం లేకుండా నావల్నీ శ్వాస తీసుకుంటున్నారు. కాగా నావల్నీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యతిరేక రాజకీయ శిబిరంలో ఉన్నారు. సైబీరియాలోని టోమ్‌స్క్ నగరం నుంచి మాస్కోకి విమానంలో వెళుతుండగా అనారోగ్యానికి గురవడంతో ఓమ్‌స్క్ నగరంలో విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేసి ఆస్పత్రికి తరలించారు. గతంలో కూడా నావల్నీపై అనుమానిత విషప్రయోగం జరగ్గా ఆసుపత్రి పాలయ్యారు.

కేరళలో జార్జి ఫ్లాయిడ్ తరహా ఘటన?

భగ్గుమంటున్న సోషల్ మీడియా

కోచి: కేరళలో చోటుచేసుకున్న 'జార్జి ఫ్లాయిడ్' మాదిరి సంఘటనపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కేరళ పోలీసు అధికారి ఒకరు, ఓ వ్యక్తిని నేలకేసి అదిమిపెట్టి అతనిపై కూర్చున్న చిత్రం ఇంటర్నెట్‌లో చర్చనీయాంశమైంది. కేరళ ఉన్నత విద్యాశాఖ మంత్రి కే.టీ. జలీల్ కాన్వాయ్ వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకున్నట్టు తెలిసింది. ఇటీవల సంచలనం సృష్టించిన బంగారం స్మగ్లింగ్ కేసులో ఈడీ అధికారులు మంత్రి జలీల్‌ను ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఆయన రాజీనామా చేయాలంటూ ఆంటోనీ అనే కార్యకర్తతో సహా పలువురు కేరళ యువజన కాంగ్రెస్ సభ్యులు ఆదివారం సాయంత్రం నిరసన ప్రదర్శన చేపట్టారు. మంత్రి కాన్వాయ్ సమీపిస్తుండటంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు వెంటపడ్డారు. వారినుంచి తప్పించుకునేందుకు రోగి గదిలో కింద పడిపోయిన ఆంటోనీ లేచేందుకు ప్రయత్నించారు. ఈ లోగా అక్కడకు చేరుకున్న ఓ పోలీసు అధికారి అటుగా వస్తున్న జలీల్ కాన్వాయ్ వెళ్లిపోయేవరకు అతనిని బలప్రయోగంతో నేలకు అదిమిపెట్టి ఉంచారు. ఇది గమనించిన ఆంటోనీ సహచరులు సంఘటన స్థలానికి పరిగెత్తి వచ్చి అతనిని రక్షించారు. కాగా ఈ సంఘటనకు సంబంధించిన చిత్రాన్ని కేరళ కాంగ్రెస్ నేత వీటీ బలరామ్ "ప్రజలు ఇంకా పినరయి ప్రభుత్వం.." అనే వ్యాఖ్యను జతచేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన చిత్రాలు అమెరికాలో పోలీసుల దౌర్జన్యం వల్ల మరణించిన జార్జి ఫ్లాయిడ్ లాగా ఉంటుంతో నెటిజన్లు తాజా ఘటనను ఆ ఉదంతంతో పోలుస్తూ తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.

మాస్కు ధరించకపోతే.. గోతులు తవ్వాల్సిందే

ఇందోనేషియాలో వినూత్నంగా శిక్ష అమలు చేస్తున్న అధికారులు

జకర్తా: కొవిడ్ నిబంధనలు ఉల్లఘించినందుకు ఇందోనేషియాలోని జావాకు చెందిన అధికారులు వినూత్నంగా శిక్షలు అమలు చేస్తున్నారు. జనసంచారం ఉన్న చోట మాస్కులు ధరించకుండా తిరిగిన వారికి గోతులు తవ్వే శిక్షను విధిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో కొవిడ్ బారిన పడి మృతిచెందిన వారిని పూడ్చడానికి అవసరమైన గోతులను వీరితో తీయిస్తున్నారు. తూర్పు జావా గ్రేసిక్ రీజెన్సీ ప్రాంతానికి చెందిన ఎనిమిది మంది వ్యక్తులకు అక్కడి అధికారులు ఇటీవల ఈ శిక్షను అమలు చేశారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం కరోనా రోగులు చనిపోతే గోతులు తవ్వడానికి ముగ్గురు వ్యక్తులే ఉన్నారు. దీంతో వినూత్నంగా ఆలోచించిన అధికారులు.. నిబంధనలను అతిక్రమించిన వారిని ఆ ముగ్గురికి జతగా పని చేసే శిక్ష విధించారు. ఈ ఎనిమిది మందిలో ఇద్దరు గుంత తీయడానికి.. ఒకరు వీరితో గుంత తీయించటానికి, మిగిలిన అయిదుగురు మృతదేహం ఉన్న చెక్కపెట్టెను గుంతలో పూడ్చిపెట్టేలా ఆదేశించారు. దీంతో ప్రజలు ఈ శిక్షకు భయపడి కొవిడ్ నిబంధనలు పాటించటానికి ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఇందోనేసియాలో ఇప్పటి వరకూ 2,18,382 మంది కరోనా బారిన పడ్డారు. వీరిలో 8723 మంది చనిపోయారు.

ఇక నేను భాజపాతోనే ఉంటా



ముంబయి: ముంబయిలో శివసేన కార్యకర్తల చేతిలో దాడికి గురైన నేవీ మాజీ అధికారి మదన్ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక నుంచి తాను భాజపా, ఆర్ఎస్ఎస్‌లతో ఉంటానని అన్నారు. మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'శివసేన కార్యకర్తలు నాపై దాడి చేసేటప్పుడు నేను భాజపా, ఆర్ఎస్ఎస్ మద్దతుదారుడినని ఆరోపణలు చేశారు. ఇప్పుడు చెబుతున్నా నేను ఇక నుంచి భాజపా, ఆర్ఎస్ఎస్‌లతో ఉంటా. నాపై జరిగిన దాడి గురించి గవర్నర్‌కు వివరించా. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. మహారాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని కోరా' అని మదన్ శర్మ తెలిపారు. మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రేను ఎగతాళి చేసే విధంగా ఉన్న ఫొటోను వాట్సాప్‌లో పంపినందుకు నేవీ మాజీ అధికారి మదన్‌పై పలువురు శివసేన కార్యకర్తలు దాడికి దిగిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయగా సీసీ ఫుటేజీ ఆధారంగా కేసు నమోదు చేశారు. వారిని అరెస్టు చేసి వెంటనే బెయిల్‌పై విడుదల చేశారు. వారి విడుదలను ఖండిస్తూ.. ఆయన కుటుంబీకులు అదనపు కమిషనర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అనంతరం నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఘటనపై స్పందించిన కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్.. మాజీ సైనికులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కోవిడ్ బాధిత వృద్ధురాలికి సహాయపడిన కానిస్టేబులు రవి

విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 16 : విజయనగరం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి బి. రాజకుమారి తమ సేవలు ద్వారా ప్రజలకు పోలీసుశాఖను మరింత చేరువ చేసారు. ప్రజల పట్ల పోలీసులు వ్యవహరించాల్సిన తీరు గురించి పదే పదే చెబుతూనే, ఎలా మెలగాలో చేసి చూపిస్తూ, వారిలో స్ఫూర్తిని నింపుతున్నారు. భోగాపురం పోలీసు స్టేషనులో పని చేస్తున్న ఎస్. రవికుమార్ ఇటీవల కోవిడ్ 19 బారిన పడ్డారు. చికిత్స నిమిత్తం తగరపువలస ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో చేరారు. అతను చికిత్స పొందుతున్న వార్డులోనే విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రాంతానికి చెందిన ఎం. సింహాచలం అనే 87 సం.ల వృద్ధురాలు కూడా కోవిడ్ బారిన పడి, చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రి వైద్యులు చికిత్సనైతే అందించేవారు. కానీ, ఇతరత్రా వ్యవహారాలు నిర్వహించేందుకు ఎవ్వరూ ముందుకు వచ్చేవారు కారు. వృద్ధాప్యం కారణంగా కాలకృత్యాలు తీర్చుకొనేందుకు వాష్ రూం వరకు కూడా నడిచి వెళ్ళేందుకు ఇబ్బంది పడేది. అంతేకాకుండా, వృద్ధాప్యం కారణంగా స్పష్టంగా మాట్లాడలేక పోవడం, చెవులు సరిగ్గా వినబడక పోవడం వలన ఇతరులు చెప్పే విషయాలు త్వరగా అర్థం అయ్యేవి కావు. ఇది గమనించిన కానిస్టేబులు రవి, ఆమెకు సహాయపడేందుకు ముందుకు వచ్చాడు. వార్డు బాయ్స్, స్వీపర్స్‌తో మాట్లాడి, ఆమెకు సహాయపడే విధంగా వారిని ఒప్పించారు. అన్ని విధాల ఆమెను కాలకృత్యాలు తీర్చుకొనేందుకుగాను సహాయపడుతుండేవారు. వృద్ధురాలికి అవసరమైన పండ్లు, ఇతర వస్తువులను కానిస్టేబులు రవి బయట నుండి తెప్పించేవాడు. అంతేకాకుండా, వారి కుటుంబ సభ్యులకు తరుచూ మాట్లాడి, వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితిని, ఆమె క్షేమ, సమాచారాలను అందించేవాడు. కొన్నిసార్లు వృద్ధురాలి కోడలు మరియు ఇతరకుటుంబ సభ్యులు కూడా ఆసుపత్రికి వచ్చి, వస్తువులను, పండ్లను అందించేవారు.

సమాజానికి న్యాయవాదుల పాత్ర ఎంతో అవసరం

బొబ్బిలి, వార్తావళి, సెప్టెంబర్ 16 : బొబ్బిలి పట్టణానికి చెందిన న్యాయవాది తుమరాడ గంగాధర్ బుధవారం ప్రపంచ న్యాయవాద దినోత్సవ సందర్భంగా తన కార్యాలయంలో మాట్లాడారు, న్యాయవాదులు సమాజాన్ని చైతన్యపరచడంలో బాగంగా రాజకీయ రంగమైతేనేమి, స్వచ్ఛందంగా సామాజిక సేవా రంగమైతేనేమి ప్రజా ప్రయోజనార్థం క్రియాశీలకమైన పాత్ర పోషించవల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పా భారతదేశానికి స్వదేశ స్వేచ్ఛ కోసం చేసే ఉద్యమంలో జాతిపిత మహాత్మా గాంధీలా అత్యధిక శాతం మంది న్యాయవాదులే అని అలానే భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లా మిగతా ఎక్కువశాతం మంది న్యాయవాదులే అని అయితే ప్రధానంగా రాజకీయ పోకడలు, సామాజిక స్థితిగతులు, ఆర్థిక వ్యవస్థ తీరు తెన్నులు, రాజ్యాంగ సూత్రాలు, క్రిమినల్, సివిల్, లేబర్, రెవిన్యూ మరియు అనేక విషయాలకు సంబంధించి నటువంటి చట్టాలు పట్ల సమగ్ర అవగాహన కలిగి ఉండటం, తెలుగు, ఆంగ్ల భాష పైన పట్టు ఉండటం, వీటన్నిటి కంటే మించి ధైర్యం చొరవ, లాంటి లక్షణాలు న్యాయవాదులకు ఉంటాయన్నది ఆయన ప్రగాఢ విశ్వాసంగా పెర్కొన్నారు అయితే ఓ ప్రక్క జూనియర్ న్యాయవాదులు ఆర్థిక అవస్థలు, అస్థిరత్వపు ఆదాయం కారణంగా ధైర్యంగా సమాజంలో అడుగు పెట్టలేకపోతున్నారని ఫలితంగా జూనియర్ న్యాయవాదులను ఆర్థికంగా ఆదుకునే మరెన్ని పథకాలు ప్రభుత్వం తీసుకు రావల్సిన అవసరం ఉందని అలానే ప్రజానికాన్ని జాగృతం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య చట్టసంబంధం విషయాల దృష్ట్యా న్యాయవాదులు వారధిలా సమర్థిచడమొ లేదా విమర్శించడమొ అనేది ప్రాంతీయ స్థాయిలో న్యాయవాదులపైనే ఆధారపడి ఉందని తెలిపారు. అలానే రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు స్పందించి వివిధ కోణాల్లో న్యాయవాదులకు ప్రాధాన్యతలు, క్రియాశీలకంగా వ్యవహరించే అవకాశాలు కల్పించాలని ఆ సందర్భంగా తెలిపారు.

గంటన్నర ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 16 : రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 20 నుంచి నిర్వహించనున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ నియామక రాతపరీక్షలకు కోవిడ్ పరిస్థితుల దృష్ట్యా అవసరమైన జాగ్రత్తలు చేపడుతూ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్.పి.లను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగాలకు రాతపరీక్ష ఏర్పా ట్లపై మంత్రులు ఇరుపురూ బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా పోలీసు సూపరింటెం డెంట్‌లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి పరీక్షలకు చేస్తున్న ఆయా జిల్లాల్లో పరీక్షలకు చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు భౌతికదూరం పాటించేలా, పరీక్ష కేంద్రంలోకి వెళ్లే ప్రతి ఒక్కరికీ థర్మల్ స్కానింగ్ చేసేవిధంగా, ప్రతి ఒక్కరు మాస్కు ధరించేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో బయోటేషన్ గదులు ఏర్పాటుచేసి కోవిడ్ పాజిటివ్ వారికి అందులో పరీక్షలు రాసే ఏర్పాటు చేయాలని ఈ కేంద్రాల ఇన్విజిలేటర్లుగా కోవిడ్ వారి యర్లను నియమించి వారికి పి.పి.ఇ. కిట్లు ఇవ్వాలన్నారు. పరీక్షా కేంద్రాలకు చేరుకొనేలా అభ్యర్థులకి రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులను తనిఖీచేసి లోనికి పంపేవారికి కూడా పి.పి.ఇ. కిట్లు సరఫరా చేయాలని ఆదేశించారు. పట్టణాల్లో అభ్యర్థులు పరీక్షా కేంద్రాల అడ్రసు తెలుసుకునేలా ముఖ్య కూడళ్లలో రూట్ మ్యాప్ తో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్సులో జిల్లా ఎస్.పి. బి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ లు ఆర్.మహేష్ కుమార్, జె.వెంకటరావు, జిల్లాపరిషత్ సి.ఇ.ఓ. టి.వెంకటేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, పశుసంవర్థక శాఖ జె.డి. ఎం.వి. నర్సింహ్మ లు, జిల్లా విద్యాశాఖ అధికారి నాగ మణి, మత్స్యశాఖ డి.డి. సుమలత, డిజాస్టర్ మేనేజ్ మెంట్ డి.పి.ఎం. పద్మావతి, డిప్యూటీ సి.ఇ.ఓ. రామచంద్రరావు పాల్గొన్నారు.

పూల్బాగ్ పార్కు సుందరీకరణ

మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ హరి జవహర్‌లాల్

విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 16 : పట్టణంలోని పూల్బాగ్ పార్కు సుందరీకరణ పనులు జోరుగా జరుగుతున్నాయి. గత కొంతకాలంగా పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు, ప్లాస్టిక్ సంచులతో, చెత్తా చెదారాలతో నిండిఉండే ఈ పార్కుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.హరి జవహర్‌లాల్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. పిచ్చిమొక్కలను, చెత్తాచెదారాలను తొలగించి, సుందరీకణ పనులకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా పార్కులో బుధవారం ఉదయం కలెక్టర్ మొక్కలను నాటారు. స్వయంగా మొక్కల చుట్టూ ట్రీగార్డులను అమర్చారు. ఈ పార్కులో ఓపెన్ జిమ్‌తోపాటు, వాకింగ్ ట్రాక్, వాలీబాల్ కోర్టులు రెండు, షటిల్ కోర్టును ఏర్పాటు చేయనున్నారు. పార్కునుచుట్టూ ప్రహరీగోడ నిర్మాణాన్ని కూడా చేపట్టారు. అలాగే పార్కులో అందమైన విద్యుత్ దీపాలను అమర్చనున్నారు. బుధవారం జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్‌తోపాటు, జిల్లా అటవీశాఖాధికారి ఎస్.జానకిరావు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, డిఇ దిలీప్, హరిత విజయనగరం జిల్లా కో-ఆర్డినేటర్ ఎం.రామ్మోహన్, డాక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

డా. కోడెల శివప్రసాద్‌రావు ప్రథమ వర్ధంతి

పార్వతీపురం, వార్తావళి, సెప్టెంబర్ 16 : డా. కోడెల శివప్రసాద్ రావు గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈరోజు ఉదయం జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఐ.వి.పి. రాజు గారి ఇంటి వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఐ.వి.పి.రాజు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ ఏస్. ఎన్. ఎమ్. రాజు, రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి శ్రీ విజ్జపు ప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ శ్రీ కనకల మురళీమోహన్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మద్దాల ముత్యాలరావు, జిల్లా యువత అధ్యక్షులు శ్రీ కర్రోతు వెంకట నర్సింగరావు, మాజీ కౌన్సిలర్ శ్రీ కంది మురళి నాయుడు, పట్టణ యువత నాయకులు శ్రీ పాలినేటి మహేష్, శ్రీ బొడ్డు మహేష్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడిగా ట్రిపుల్ ఐటీ ప్రొఫెసర్

శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 16 : తాజాగా, శ్రీకాకుళం జిల్లాలోని ట్రిపుల్ ఐటీ కాలేజీలో గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేస్తున్న లక్ష్మణ్ నాయుడుకు జీతాలు ఇవ్వకపోవడంతో భవన నిర్మాణ కూలీగా మారాయి. మే 28 వరకు ఉద్యోగంలో ఉంచిన యాజమాన్యం.. తర్వాత జీతాలు ఇవ్వలేమని పంపించేశారు. దీంతో 4 నెలలుగా జీతాలు లేక, పూటగడవం కష్టంగా మారడంతో ఓ తాపీ మేస్త్రీ దగ్గర లక్ష్మణ్ నాయుడు కూలీగా పనిలో చేరారు.

ఎంపీ వేతనాల్లో కోతకు లోక్ సభ ఆమోదం

కరోనా నేపథ్యంలో ఎంపీ వేతనాల్లో కోతకు లోక్ సభ ఆమోదం తెలిపింది. మహమ్మారిపై పోరాటానికి నిధులను సమకూర్చడానికి ఏడాది పాటు ఎంపీల జీతాల్లో 30 శాతం కోతను విధించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఏప్రిల్ 6న ఈ ఆర్డినెన్స్ కు ఆమోదం తెలిపిందిఈరోజు లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సభలో ఆమోదముద్ర పడింది. మరోవైపు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు కూడా వేతనాల కోతకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. మరోవైపు, ఎంపీ లాడ్స్ నిధులను కూడా రెండేళ్ల పాటు నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది..

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి భేటీ

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి భేటీ అయ్యారు. సర్వీస్ ట్యాక్స్ మినహాయింపు, హుండీలో పాతనోట్ల వ్యవహారంపై చర్చించారు. టీటీడీ ఎస్ఎఫ్ విభాగానికి సంబంధించి బకాయిపడ్డ 23 కోట్ల 78లక్షల జిఎస్‌టి రద్దు చేయాలని కోరారు. ఈ రద్దుతో టీటీడీకి మరింత ఆర్థిక బలం లభించి అనేక సామాజిక, విద్య, ధార్మిక కార్యక్రమాలను ఎక్కువగా నిర్వహించే అవకాశం కలుగుతుందని సుబ్బారెడ్డి వివరించారు. భక్తులు హుండీలో వేసిన 500, వెయ్యి రూపాయల నోట్ల నిర్మలా సీతారమన్‌కు వివరించారు టీటీడీ చైర్మన్. ఆ డబ్బును రిజర్వ్ బ్యాంకులోగానీ.. ఇతర బ్యాంకు ల్లోగానీ డిపాజిట్ చేసేందుకు అనుమతివ్వాలని కోరారు.

ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 16 : గ్రామ, వార్డు సచివాలయ పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు. అభ్యర్థులు గంటన్నర ముందుగా పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలి. గ్రామ, వార్డు సచివాలయ పరీక్షలపై రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మునిసిపల్, పట్టణ అభివృద్ధి శాఖా మంత్రి బొత్స సత్యనా రాయణ జిల్లా కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 20 నుంచి 26 వరకు గ్రామ, వార్డు సచివాలయ పరీక్షలు నిర్వహిస్తున్నామని మంత్రులు చెప్పారు. రాష్ట్రంలో 16 వేలకు పైగా పోస్టుల భర్తీకి నియామక పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మొదటి రోజున 4,56,995 మంది పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. అధిక సంఖ్యలో అభ్యర్థులు మొదటి రోజు హాజరు కానున్న దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రులు అన్నారు. ఇప్పటికే ప్రశ్నపత్రాలు, ఓఎంఆర్ షీట్లు జిల్లాలకు పంపిణీ చేశామని చెప్పారు. పరీక్ష కేంద్రాలను రాష్ట్ర కమాండ్ కంట్రోల్ రూంలతో అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు. ఎక్కడా ఎటువంటి ఆరోపణలకు తావులేకుండా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. మునిసిపల్ కమీషనర్లు, పంచాయతీ అధికారులు కేంద్రాలను శానిటైజ్ చేయాలని అన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు విధిగా ఆరోగ్య సేతు యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. అభ్యర్థులు ఐడి కార్డు, హాల్ టికెట్ విధిగా తీసుకు రావాలని స్పష్టం చేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దార్, జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి, జిల్లా పరిషత్ సిఇఓ. జి.చక్రధర రావు, డిపిఓ వి.రవికుమార్, డిఇఓ కె.చంద్రకళ, వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్, పశుసంవర్థక శాఖ జెడి డా.ఏ.ఈశ్వర రావు, ఎస్.సి కార్పొరేషన్ ఇడి కె.రామారావు, డిఎంహెచ్ఓ డా.ఎన్. అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పిన నైజం చంద్రబాబు అయితే, మాటతప్పని నైజం సీఎం జగన్‌ది



జియ్యమ్మవలస, వార్తావళి, సెప్టెంబర్ 16 :మాట తప్పిన నైజం చంద్రబాబు అయితే, మాటతప్పని నైజం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి దని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలగట్ల శ్రావణి అన్నారు. వైయస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా బుధవారం నాడు ఫుల్ బాగ్ లోని మూడవ డివిజన్ పరిధిలో పార్టీ ఇన్చార్జ్ వేముల రాంప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వైయస్సార్ ఆసరా సంబరాలలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వార్డుకు చేరుకోగానే డివిజన్ పార్టీ నాయకులు సాదర స్వాగతం పలికారు. ముందుగా మావుళ్ళమ్మ తల్లి, పాదాల అమ్మ తల్లి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్రపటాలకు లబ్ధి పొందిన డ్వాక్రా మహిళల ఆనందోత్సాహాల మధ్య పాలాభిషేకం చేశారు. అనంతరం జై జగన్ అంటూ పొదుపు సంఘాల మహిళలు నినాదాల మధ్య కోలగట్ల శ్రావణి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర లో ప్రజల సమస్యలను వినతుల రూపంలో తీసుకున్నారని అన్నారు. నేను విన్నాను అంటూ అన్ని సమస్యలపై అధ్యయనం చేసి, ప్రజలకు ఎటువంటి పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందో ఆలోచించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి వాటికి రూపకల్పన చేసి పథకాలు ప్రజలకు చేరువయ్యేందుకు గ్రామ, వార్డు వాలంటరీ వ్యవస్థను అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోట మొహంతి శ్రీను, వేముల ప్రకాష్‌తో పాటు, పార్టీ నాయకులు, మెప్మా అధికారులు, పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

2.3 శాతం తగ్గిన ఆస్తి ధరలు

కరోనా వైరస్ మహమ్మారి కారణంగా కరోనా వైరస్ మహమ్మారి కారణంగా గృహ ధరల పెరుగుదల విషయంలో భారత్ ర్యాంక్ 11 స్థానాలు పడిపోయి 54కు చేరింది. గతేడాదితో పోలిస్తే ధరలు 2 శాతం తగ్గాయని గ్లోబల్ ప్రాపర్టీ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ సర్వే తెలిపింది. రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ ధరల్లో తగ్గుదల కారణంగా 56 దేశాల్లో భారత్ 54వ ర్యాంక్‌కు పడిపోయింది. డిమాండ్ తగ్గడం, ప్రజల కొనుగోలు సామర్థ్యం కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో నివాస ఆస్తుల ధరలు 1.9 శాతం తగ్గాయి. మూడు నెలల్లో భారత్ 11 స్థానా లు పడిపోయింది. నైట్ ఫ్రాంక్ 56 దేశాలలో నివాస ఆస్తి ధరలలో వచ్చిన మార్పుల ఆధారంగా ఈ నివేదికను విడుదల చేసింది. 2020 మొదటి త్రైమాసికంలో ఈ సూచీలో భారత్ 43వ స్థానంలో ఉంది. నివేదిక ప్రకారం, 2019 నాలుగో త్రైమాసికంతో పోలిస్తే 2020 రెండో త్రైమాసికంలో నివాస ఆస్తి ధరలు 2.3 శాతం తగ్గాయి. 2020 మొదటి త్రైమాసికంతో పోలిస్తే రెండవ త్రైమాసికంలో 1.6 శాతం తగ్గుదల ఉంది. పెరుగుదల విషయంలో భారత్ ర్యాంక్ 11 స్థానాలు పడిపోయి 54కు చేరింది. గతేడాదితో పోలిస్తే ధరలు 2 శాతం తగ్గాయని గ్లోబల్ ప్రాపర్టీ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ సర్వే తెలిపింది. రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ ధరల్లో తగ్గుదల కారణంగా 56 దేశాల్లో భారత్ 54వ ర్యాంక్‌కు పడిపోయింది. డిమాండ్ తగ్గడం, ప్రజల కొనుగోలు సామర్థ్యం కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో నివాస ఆస్తుల ధరలు 1.9 శాతం తగ్గాయి. మూడు నెలల్లో భారత్ 11 స్థానా లు పడిపోయింది. నైట్ ఫ్రాంక్ 56 దేశాలలో నివాస ఆస్తి ధరలలో వచ్చిన మార్పుల ఆధారంగా ఈ నివేదికను విడుదల చేసింది. 2020 మొదటి త్రైమాసికంలో ఈ సూచీలో భారత్ 43వ స్థానంలో ఉంది. నివేదిక ప్రకారం, 2019 నాలుగో త్రైమాసికంతో పోలిస్తే 2020 రెండో త్రైమాసికంలో నివాస ఆస్తి ధరలు 2.3 శాతం తగ్గాయి. 2020 మొదటి త్రైమాసికంతో పోలిస్తే రెండవ త్రైమాసికంలో 1.6 శాతం తగ్గుదల ఉంది.

పోలవరం బకాయిల చెల్లింపు

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.3,805 కోట్ల బకాయిల చెల్లింపు ప్రక్రియను త్వరలోనే పూర్తి చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హామీ ఇచ్చారు. ప్రాజెక్టును అనుకున్న తేదీలోగా పూర్తి చేయడానికి వీలుగా బకాయిలను వెంటనే విడుదల చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి చేసిన విజ్ఞప్తిపై ఆమె స్పందించారు. మంగళవారం రాజ్యసభ జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై నిర్మలా సీతారామన్ స్పందిస్తూ- పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం చేసిన ఖర్చును ధ్రువీకరిస్తూ కాగ్ ఇచ్చిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తమకు సమర్పించినట్లు తెలిపారు.

నాకు కరోనా పాజిటివ్ వచ్చింది... : నాగబాబు

తనకు కరోనా వైరస్ సోకినట్టు మెగా బ్రదర్ నాగబాబు వెల్లడించారు. నిజానికి నాగబాబుకు కరోనా వైరస్ సోకినట్టు గత రెండుమూడు రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కానీ, మెగా కాంపౌండ్ ఎక్కడ కూడా పొర బయటకు రానివ్వలేదు. ఈ నేపథ్యంలో నాగబాబే స్వయంగా బుధవారం ఈ విషయాన్ని తన ట్విట్టర్ ఖాతాలో వెల్లడించారు. నాకు కరోనా పాజిటివ్ తేలింది. తొందరగా కరోనాను జయించి ప్లాస్మాను దానం చేస్తానని ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు. కాగా, నాగబాబు గత కొన్నిరోజులుగా ఓ ఛానల్‌లో వచ్చే కామెడీ షో షూటింగ్‌లో పాల్గొంటున్నారు. అక్కడ నుంచే ఆయనకు ఈ వైరస్ సోకివుంటుందని భావిస్తున్నారు. ఏదేమైనా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగబాబు సూచించారు. నాగబాబు త్వరగా కోలుకోవాలని అతని అభిమానులు రీట్వీట్లు పెడుతున్నారు. మరోవైపు, తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అనేక మంది ప్రముఖులు ఈ వైరస్ బారినపడికోలుకుంటున్నారు. ఇలాంటి వారిలో నిర్మాత బండ్ల గణేష్, దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, దర్శకుడ తేజ ఉన్నారు.

సంపాదకీయం

వివాదానికి తెరపడాలి

రియా చక్రవర్తి అరెస్టుతో సుశాంత్ మరణంపై రాజుకున్న వివాదానికి తాత్కాలికంగా తెరపడిందని అందరూ అనుకునేలోగానే ఇప్పుడు కంగనా ఇంటి కూల్చివేత వివాదం ఎజెండాలో కొచ్చింది. ఈ రెండు ఉదంతాలూ పరస్పర సంబంధమైనవి కాకపోయివుంటే ఈ కూల్చివేత ఇంత ఆదరా బాదరాగా జరిగేది కాదు. అలాగే ఇంత ప్రముఖంగా చర్చకొచ్చేది కూడా కాదు. ఎందుకంటే ఇంతక్రితం షారుఖ్ ఖాన్, సోనూసూద్ వంటి బాలీవుడ్ ప్రముఖుల నివాసాల్లో సైతం బీఎంసీ అక్రమ నిర్మాణాల పేరిట కొన్నింటిని కూల్చివేసింది. ఇటీవలకాలంలో శివసేనపై, ముంబై మహా నగరంపై కంగనా చేస్తున్న వ్యాఖ్యానాలు ఆ పార్టీకి ఆగ్రహం కలిగిస్తున్నాయి. సుశాంత్‌సింగ్ కేసులో ముంబై పోలీసుల వ్యవహారశైలిని ఆక్షేపిస్తూ ఆ నగరాన్ని కంగనా పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పోల్చారు. ఇక్కడ జీవనం సాగించాలంటే భయంగా వుందని వ్యాఖ్యానించారు. అందుకు జవాబుగా శివసేన సైతం ఆమెపై నోరు పారేసుకుంది. దాంతో తన ప్రాణాలకు ముప్పువుందంటూ ఆమె కేంద్రానికి విన్నవించుకుని వై ప్లస్ సెక్యూరిటీ కూడా సాధించుకున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ఎవరైనా చేసిన ప్పుడు శివసేన ప్రతీకారం ఏ స్థాయిలో వుంటుందో అందరికీ తెలుసు. కానీ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్నందువల్ల, ఆ అధికారాన్ని ఎన్‌సీపీ, కాంగ్రెస్‌లతో పంచుకుంటాన్నందువల్లా ఆ పార్టీ ఈసారి భౌతిక దాడులకు బదులు వాగ్యుద్ధానికి మాత్రమే పరిమితమైంది. కానీ అధికారాన్ని విని యోగించి తన చేతనైంది చేయడానికి సిద్ధపడింది. దాని పర్యవసానమే బుధవారంనాటి కూల్చివేత. కంగనా బంగ్లాలో కొన్ని అక్రమ నిర్మాణాలున్నాయని బీఎంసీ మొన్న సోమవారం ఆమెకు నోటీసులు జారీ చేసింది. అది అవాస్తవమని ట్విటర్‌లో కంగనా జవాబిచ్చారు. ఆమె సిబ్బంది కూడా బీఎంసీకి లిఖితపూర్వక సమాధానం పంపారు. అది అందుకున్న వెంటనే బుధవారం ఉదయం బీఎంసీ కూల్చివేత మొదలుపెట్టింది. మధ్యాహ్నానికి స్టే రావదంతో అది తాత్కాలికంగా నిలిచింది. ముంబై మహానగరంలో అధికారుల కుమ్మక్కు కారణంగా అనేకానేక అక్రమ నిర్మాణాలు బయల్దేరు తున్నాయని, పర్యవసానంగా వర్షాకాలంలో నగరం వరదల్లో చిక్కుకుంటున్నదని పర్యావరణవేత్తలు ఎప్పటినుంచో ఆరోపిస్తున్నారు. ఇలా నిబంధనలకు విరుద్ధంగా సాగిస్తున్న నిర్మాణాలు నగరంలో నిరుపేదలు, సాధారణ పౌరుల బతుకుల్ని నరకప్రాయం చేస్తున్నాయని వారంటున్నారు. కనుక అక్రమ నిర్మాణాలు కూల్చేయాల్సిందే. కానీ అందుకు తగిన విధివిధానాలు అనుసరించాలి తప్ప ఇష్టానుసారం చేయడం ఎవరూ హర్షించరు. ఇది హఠాత్తుగా చేసింది కాదని...ఆమెకు 2018లోనే నోటీసులిచ్చామని బీఎంసీ చెబుతోంది. అది నిజమే కావొచ్చు... కానీ దానిపై ఆమె కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. తాజాగా ఇచ్చిన నోటీసుకు సైతం కంగనా సిబ్బంది జవాబిచ్చారు. ఆ వెంటనే కూల్చివేత ప్రారంభించాల్సిన అగత్యం ఏమొచ్చిందో బీఎంసీ సంతృప్తికరమైన జవాబివ్వలేక పోతోంది. ఒకవంక ఆమెకూ, శివసేనకూ మధ్య వివాదం రాజుకుని తారస్థాయికి వెళ్లిన సమయంలో ఇది చోటుచేసుకోవడం వల్ల ఖచ్చితంగా ఇది చేధింపుగానే అందరూ భావిస్తారు. ఈ వివాదం మొత్తానికి మూలాలు ఎక్కడున్నాయో అందరికీ తెలుసు. సుశాంత్ మరణానికి మానసిక ఒత్తిళ్లే కారణమని, ఇలాంటి ఒత్తిళ్లను అయినవాళ్లు సకాలంలో గుర్తించకపోతే బాధితులు ఆత్మహత్య చేసుకునేవరకూ వెళ్తారని చానెళ్ల నిండా నివుణులు చర్చిస్తున్న సమయంలో కంగనా రనౌత్ రంగ ప్రవేశం చేసి పూర్తి భిన్నమైన కథనం వినిపించారు. బాలీవుడ్‌లో బంధుప్రీతిని ప్రోత్సహించే మూవీ మాఫియా అతన్ని మృత్యు ఒడిలోకి నెట్టిందని ఆరోపించారు. ఇందులో కొందరు రాజకీయ నాయకుల ప్రమేయం కూడా వున్నదని ఆమె చెప్పారు. ఆ తర్వాత మొత్తం మారిపోయింది. అది చూస్తుండగానే కంగనాకూ, శివసేనకూ... కంగనాకూ, ఇతర బాలీవుడ్ నటీ మణులకూ మధ్య వివాదంగా మారింది.బిహార్ ఎన్నికల్లో లబ్ధిపొందడానికే బీజేపీ ఉద్దేశపూర్వకంగా ముంబై పోలీసులపై బురద జల్లుతున్నదని, వారి తరఫున కంగనా ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తున్నారని శివసేన ఆరోపిస్తోంది. అందులో వాస్తవం కూడా ఉండొచ్చు. కానీ ఒక నటి చేసిన వ్యాఖ్యలు సీరియస్‌గా తీసుకుని, ఆమెపై కక్ష సాధిస్తున్నట్లు కనబడేలా వ్యవహరించడం శివసేన అపరపక్వతను పట్టిచూపుతుంది. దశాబ్దాలుగా మహారాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్న శివసేన గతంలో ఎన్నోసార్లు దూకుడు ప్రదర్శించి వివాదాల్లో చిక్కుకుంది. స్థానికుల ఉపాధి కాజేస్తున్నారన్న వంకతో స్థానికేతరులపై ఆ పార్టీ దాడులు చేసింది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి నేతృత్వంవహిస్తూ ఇంత అసహనం, ఇంత తొందరపాటు ప్రదర్శించడం ఆ పార్టీకే కాదు... కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు కూడా రాజకీయంగా ఇబ్బందులు తెస్తుంది. లాక్‌డౌన్ వర్తమానసానంగా మన దేశంలో సామాన్యుల జీవనం ఎంత దుర్భరంగా మారిందో కళ్లకు కట్టే కథనాలు అంతర్జాతీయ మీడియాలో ప్రముఖంగా వస్తున్నాయి.

సెప్టెంబర్ 17 సంఘసంస్కర్త రామస్వామి నాయకర్ జయంతి

1879 : నాస్తికవాది మరియు సంఘసంస్కర్త ఇ.వి. రామస్వామి నాయకర్ జనన (మ.1973).
1882 : ఆధునిక ఆంధ్ర చిత్రకారులకు అదిగురువు అన్నెవ్వో కూర్మే జనన.(మ.1958)
1906 : ప్రముఖ గాంధేయవాది, స్వాతంత్ర్య సమర యోధుడు వావిలాల గోపాలకృష్ణయ్య జనన(మ.2003).
1915 : భారతదేశపు చిత్రకారుడు ఎం.ఎఫ్. హుసేన్ జనన.(మ.2011)(చిత్రంలో)
1922 : సుప్రసిద్ధ నాటక రచయిత ముత్తరాజు సుబ్బారావు మరణం(జ.1888).
1925 : ప్రముఖ రచయిత్రి, చిత్రకారిణి శివరాజు సుబ్బులక్ష్మి జనన.
1929 : భారతీయ కామిక్స్ సృష్టికర్త అనంత్ పాయ్ జనన (మ.2011).
1930 : ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు లాల్గుడి జయరామన్ జనన (మ.2013).
1937 : ప్రసిద్ధ భారతీయ కవి మరియు సాహిత్య విమర్శకుడు నీతాకాండ్ మహాపాత్ర జనన.
1943 : తెలుగు సినీ నిర్మాత మరియు పారిశ్రామికవేత్త శిక్కురవరపు సుబ్బారామిరెడ్డి జనన.
1948 : తెలంగాణ విమోచన దినోత్సవం
1950 : భారతీయ జనతా పార్టీ నాయకుడు, భారత 14వ ప్రధానమంత్రి నరేంద్ర మోడి జనన.

పెరియార్ ఈరోడ్ వేంకట రామస్వామి పూర్వపు మద్రాసు ప్రెసిడెన్సీలోని ఈరోడ్ పట్టణంలో 1879 వ సంవత్సరం సెప్టెంబర్ 17 వ తారీఖున జన్మించారు. ఈయన పెరియార్ గా, తండ్రి పెరియార్ గా, రామస్వామిగా, ఇ.వి.ఆర్.గా కూడా సుప్రసిద్ధులు.ఈయన నాస్తికవాది, సంఘ సంస్కర్త, తమిళనాడులో ఆత్మగౌరవ ఉద్యమం, ద్రావిడ ఉద్యమ నిర్మాత. దక్షిణ భారతీయులను రాక్షసులూ, వానరులూగా చిత్రీకరించిందంటూ రామాయణాన్ని, రాముడిని ఈయన తీవ్రంగా విమర్శించాడు. 1904లో ఈయన కాశీ లోని విశ్వనాథుడి దర్శనార్థం వెళ్ళినపుడు అచట జరిగిన అవమానంతో ఈయన నాస్తికుడిగా మారాడని చెప్తారు. హేతువాదిగా మారి హిందూ మతాన్ని అందులోని కులవ్యవస్థను అసహ్యించుకున్నారు. మరీ ముఖ్యంగా బ్రాహ్మణ వర్గాన్ని ద్వేషించాడు. వీరి పూర్వీకులు కర్ణాటక ప్రాంతానికి చెందిన కన్నుడ బలిజలు .ఈయన 1919 నుండి 1925 వరకు కాంగ్రెస్ పార్టీలో ఉండి దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాడాడు. తదనంతర కాలంలో ఈయన, ఇతని అనుచరులు దేశ స్వాతంత్ర్యం కన్నా సాంఘిక సమానత్వం కొరకు ఎక్కువగా పోరాడారు. అన్నికులాలవారికీ సమానంగా దేవాలయ ప్రవేశార్హత ఉండాలని వాదించారు. 1937 వ సంవత్సరంలో రాజాజీ నేతృత్వంలోని మద్రాస్ ప్రెసిడెన్సీ కాంగ్రెస్ ప్రభుత్వం హిందీ భాషను మద్రాసు రాష్ట్ర పాఠశాలల్లో ప్రవేశపెట్టినపుడు పెరియార్ తన జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో హిందీ వ్యతిరేకోద్యమాన్ని పెద్దయెత్తున చేపట్టి చివరికి హిందీ బోధనను విరమింపచేశాడు. తరువాత ఈయన పార్లమెంటరీ రాజకీయాల మీద విశ్వాసం కోల్పోయి జస్టిస్ పార్టీని ద్రావిడర్ కళగం అనే సామాజికోద్యమ సంస్థగా మార్చాడు. రాజకీయాలవైపు మొగ్గుచూపిన కొందరు అనుచరులు ఆయన నుండి విడిపోయి అన్నాదురై నాయకత్వంలో ద్రవిడ మున్నేట్ర కళగం (డి.యమ్.కె.) అనే పేరుతో కొత్త పార్టీ ప్రారంభించాడు. ఆ తరువాత 1969లో అన్నాదురై మరణం తర్వాత కరుణానిధి నాయకత్వంతో విభేదించిన యమ్.జి.రామచంద్రన్ డి.యమ్.కె. నుండి విడిపోయి అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (ఎ.ఐ.ఎ.డి.యమ్.కె.) అనే పేరుతో మరో పార్టీ స్థాపించాడు. ఈ రెండు పార్టీలే అప్పటి నుండి నేటివరకు తమిళనాడు రాజకీయాలను శాసిస్తున్నాయి. రామస్వామి 24 డిసెంబరు 1973 న కన్నుమూశారు.

రామ లక్ష్మణుల అనుబంధం!

విడదీయరాని అన్నాదమ్ముల అనుబంధానికి ప్రతీక రామ లక్ష్మణులు. ఒకే తల్లి కడుపులో పుట్టకపోయినా అంతకన్నా ఎక్కువ మమకారాన్నే పెనవేసుకున్న రెండు ఆత్మలు వారివి. భారతీయ సంస్కృతిలో ఎవరికైనా కవల పిల్లలు పుడితే రామ లక్ష్మణులను తలచుకుంటారు. యుగయుగాలుగా అన్నాదమ్ములకు వారితోపాటు లవకుశులు, బల రామక్రష్ణుల పేర్లు పెట్టడమూ సహజమైంది. రామాయణంలోనే 'భరత శత్రుఘ్నులూ' చెక్కుచెదరని సోదర ప్రేమకు గొప్ప ఉదాహరణలు. ఈ కలికాలంలో అన్నాదమ్ములకు పెండ్లిళ్లు కాగానే వేరు కాపురాలు పెట్టడం, తల్లిదండ్రులను ఇబ్బందుల పాలుచేయడం వంటి అనారోగ్యకర ధోరణులు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో పరస్పర త్యాగాలతో విలసిల్లిన రామ లక్ష్మణులు వంటి పౌరాణిక ఆదర్శమూర్తుల జీవిత కథలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. 'నీ సోదరులు నీకు అండగా ఉండటం నీ విజయానికి ఒక కారణం' అని రావణుడే అనువులు బాసేముందు రామునితో అన్నాడంటే, ఆ అన్నాదమ్ముల అవ్యాజమైన ప్రేమ ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు.రాముడు పద్నాలుగేండ్లు అరణ్యవాసం చేయటానికి సిద్ధమైన వేళ, లక్ష్మణుడు 'తానూ వెంట వస్తానన్నాడు. 'తండ్రిది తొందరపాటు నిర్ణయం' అని నిందిస్తాడు కూడా. దానికి రాముడు, 'లక్ష్మణా! ధర్మం, అర్థం, కామం.. మూడు పురుషార్థాలలో 'ధర్మం భార్య వంటిది'. దానితోనే అర్థకామాలకు విలువ. అందుకే, భార్య 'ధర్మపత్ని'. సీత మాత్రమే నాతో వస్తుంది. నువు నీ భార్య దగ్గరే ఉండు' అన్నాడు. లక్ష్మణుడు తృప్తి చెందక, 'వెంట వస్తానని' పట్టబడుతాడు. 'మూడు పురుషార్థాలు, అన్నాదమ్ములు అనుభవించలేనివి ఏవీ నేను అనుభవించను' అని కూడా రాముడు త్యాగనిరతిని వ్యక్తం చేశాడు. అయినా, వినకుండా లక్ష్మణుడు రామునితో వెళతాడు. 'భరతుడు పట్టాభిషేకం చేసుకుంటే మన అమ్మల (కౌసల్య, సుమిత్ర)కు ఆదరణ తగ్గుతుంది. కనుక, వారిని రక్షించటానికి నువు ఇప్పటికైనా అయోధ్యకు వెళ్లు' అని రాముడు మరో ప్రయత్నంగా లక్ష్మణుని ఆదేశిస్తాడు. అది విన్న సౌమిత్రి, బాణం వంటి మాట అంటాడు. 'అన్నా! సీతమ్మకు ఇలాగే చెప్పి పంపగలవా?'. రాముడు ఆశ్చర్యపోతాడు. అక్కడికో ఊరుకోకుండా, 'నీల్లను విడవి చేవ ఒడ్డున నడవేస్తే తడి ఆరేదాక మాత్రమే బతుకుతుంది. నేనూ అంతే!' అని అన్నపై అవ్యాజమైన ప్రేమను చూపిస్తాడు. భరతుడు కూడా గుహుని ఆశ్రమంలో సీతారాములు నిద్రించిన గడ్డిపైనే పడుకొని, తన సోదర ప్రేమను ప్రకటిస్తాడు. అంతేకాదు, పద్నాలుగేండ్లపాటు తానూ నారచస్త్రాలే ధరించాడు. పెద్దన్న (రాము) పాదుకలను సింహాసనంపై ఉంచి 'రాముని పేరు'పైనే రాజ్యపాలన చేస్తాడు. యుద్ధంలో లక్ష్మణుడు మూర్ఛిల్లిన వేళ అయితే, రాముడు తమ్ముడి కోసం విలవిల లాడుతాడు. ఒక దశలో హనుమంతునితో సీతమ్మ 'రామునికి నాకన్నా లక్ష్మణుడే ఎక్కువ' అంటుంది. అదే నిజమన్నట్లుగా రాముడు, 'తమ్ముడు (లక్ష్మణుడు) శాశ్వతంగా దూరమైతే నా ప్రాణాలు పోతాయా' అని అంటాడు. ఎంత భావోద్వేగమో చూడండి. లక్ష్మణుని వలె శత్రుఘ్నుడు కూడా భావగుణ సంపన్నుడు. రాముని కోసం మంథరపై కోపం ప్రకటించి 'ఛిప్తాన్'నన్నాడు. దానికి భరతుడు తమ్మిని ఓదార్చి చెప్పటంతో శాంతిస్తాడు. పట్టాభిషేక సమయంలో కూడా 'లక్ష్మణా! నీవే రాజ్యమేల వలసి ఉంటుంది' అని తమ్ముని పై వాత్సల్యం కురిపించాడు రాముడు. ఇలా, రామాయణంలో 'అన్నాదమ్ముల ప్రేమ' యుగయుగాలకూ ఆదర్శమైంది. ప్రేమ, పేగుబంధం, ఆప్యాయత అనురాగాలకు మాత్రమే విలువ ఇవ్వాలని, ఆరంబరాలు, ఆస్తిపాస్తులకు కాదని రామాయణంలోని ఈ నలుగురి అన్నాదమ్ముల అనుబంధం మనకు ప్రబోధిస్తున్నది. తాత్కాలిక సుఖాల కోసం మల్లెతీగలా అల్లుకున్న అనుబంధాలను నానకం నేనొకోకుండా సర్దుబాటు, సంయమనం, సహనం, విచక్షణలతో అన్నాదమ్ములు కలిసిమెలిసి జీవించాలన్నదే ఇందులోని సందేశం.

అయోధ్యకు చేరిన సుమంత్రుడు

(నిన్నటి తరువాయి)

చెప్పాడు సుమంత్రుడు.ఆ మాటలకి నెత్తికొట్టు కున్నాడు దశరథుడు.“ఇంతటి ఘోరానికి కారణమైన మీరంటే తనకి భయం లేదని చెప్పమన్నాడు. మీరు తన తండ్రి అయినందుకు సిగ్గుపడుతున్నానని చెప్పమన్నాడు. ఇకపై తల్లీ తండ్రీ గురువూ బంధువూ అందరూ అంతా తనకి రామునితో చెప్పమన్నాడు.” అన్నాడు సుమంత్రుడు. పెద్దపెట్టున రోదించసాగాడు దశరథుడు.“మా సీత ఏమన్నది?” అడిగింది కౌసల్య.“ఆ మహాతల్లి ఏమీ మాట్లాడలేదమ్మా! ఏడుస్తున్న రాముణ్ణీ, అవేశపడుతున్న లక్ష్మణుణ్ణీ చూసి ఏదీ అంతుచిక్కక అల్లాడిపోయింది. పాపం, చెప్పలేని దిగులుతో కన్నీరుపెట్టుకుంది.” అన్నాడు సుమంత్రుడు. “తర్వాత?” అడిగాడు దశరథుడు.“తర్వాత ఏముంది మహారాజా? రామలక్ష్మణులు జటలు ధరించారు. ఒక చేత్తో విల్లూ, మరో చేత్తో ఖడ్గం పట్టుకుని లక్ష్మణుడు ముందు నడచి తోవ చూపిస్తుంటే అతన్ని సీతారాములు అనుస రించి వెళ్ళిపోయారు, కనుమరుగైపోయారు.” అన్నాడు సుమంత్రుడు. కళ్ళు చెమర్చుకున్నాడు.“రాముణ్ణి అడవిలో విడవి వచ్చినందుకు ప్రజలు ఏమంటు న్నారు?” “ఏమంటారు మహారాజా? ఒక్కపెట్టుగా అంతా రోదిస్తున్నారు. రావివియోగాన్ని తట్టుకోలేక కుమిలి కుమిలి విలవిస్తున్నారు. వీరూ వారని లేదు, అంతా దుఃఖసాగరంలో మునిగిపోయారు. ఒక్క మాటలో చెప్పాలంటే అయోధ్యనగరం ఇప్పుడు తల్లి కౌసల్యలా తల్లడిల్లిపోతోంది మహారాజా, తల్లడిల్లి పోతోంది.” అన్నాడు సుమంత్రుడు. దుఃఖాన్ని ఆపుకోలేక అతనూ ఘోరుమన్నాడు.

కౌసల్య కడుపుకోత: దశరథునికి కనిపించిన దృశ్యం

గంగను దాటి సీతారామలక్ష్మణులు తనకు ఎలా కనుమరుగైపోయిందీ వివరించాడు సుమంత్రుడు. రామ వియోగాన్ని తట్టుకోలేక విలవిల్లాడుతున్న అయోధ్యను గురించీ కూడాచెప్పాడతను. రాముడు లేని అయోధ్య, తల్లి కౌసల్యలా తల్లడిల్లిపో తోందన్నాడు. ఆ మాటలకి కన్నీరు మున్నీరయ్యాడు దశరథుడు. ప్రాయశ్చిత్తంగా రెండు చేతుల్తోనూ చెంపలా వాయించుకున్నాడు. వారించాడతన్ని సు మంత్రుడు. అతని చేతులు గట్టిగా పట్టుకున్నాడు. “బుద్ధిలేదు సుమంత్రా! నాకు నిజంగా బుద్ధి లేదు. నీలాంటి మంత్రులూ, సామంతులూ, పెద్దలూ ఎందరున్నా, మిమ్మల్ని సంప్రదించకుండా, మీతో ఒక్క మాట కూడా మాట్లాడకుండా, కైక కోరికను తీర్చాను చూడూ, అదీ...అదీ నేను చేసిన పెద్ద తప్పు, మహా తప్పు చేశాను. ఫలితాన్ని అను భవిస్తున్నాను.” అన్నాడు దశరథుడు. “అయిపో యినదానికి అంగలార్చి లాభం లేదు మహారాజా, ఊరుకోండి.” అన్నాడు సుమంత్రుడు.“అవును, అంగలార్చి లాభం లేదు, నిజమే! అయితే సుమంత్రా! నాకో చిన్న సాయం చేసిపెడతావా?” “చెప్పండి మహారాజా”“రాముడు ఇంకా దూరం పోకముందే నన్ను అతని దగ్గరకు చేర్చు. లేదూ, రాజ్యంలో ఇంకా నా మాట చెల్లుబాటు అవుతున్న ట్టయితే, వెళ్ళి, రాముణ్ణి వెంటనే వెనక్కి తీసుకుని రా! నా జీవనజ్యోతి, నా ఆశాదీపం రాముడు లేకుండా నేను బతకలేనయ్యా. క్షణం కూడా బతకలేను.” అన్నాడు దశరథుడు. మళ్ళీ తనని తాను కొట్టుకుని, హింసించుకుని మూర్ఛిల్లాడు. అతనికి సపర్యలు చేసేందుకు పరిచారికలు ముందుకుంకోరు. అయిదురోజులుగా నిద్రలేదు, ఆహారం లేదు. నీరసంతో వణికిపోతోంది కౌసల్య. అలా వణికిపోతూనే సుమంత్రునితో ఇలా అన్నదామె.“సుమంత్రా! నీకు చేతులెత్తి దండం పెడతాను, నన్ను నా పిల్లల దగ్గరకి తీసుకుని పో! నువ్వు వచ్చిన రథం అలాగే ఉన్నది కదా, పద, ఇక్ష్వణ్ణుంచి వెళ్ళి పోదాం. సీతారామలక్ష్మణులు లేని ఈ అయోధ్యలో నేనుండలేనయ్యా, ఉండలేను.” “ఉండలేరమ్మా, నిజమే! కాకపోతే అన్నీ తెలిసిన మీరు కూడా ఇలా మాట్లాడడం బాగోలేదు. దయ చేసి దుఃఖాన్ని ఉగ్గబట్టుకోండి. తల్లీ! మీకో నిజం చెప్పనా, జరిగిన దానికి రాముడే కోపతాపాలు మాని సీతాలక్ష్మణులతో సుఖంగా ఉన్నాడు. భార్యతోనూ, తమ్మునితోనూ అరణ్యాల్లో హాయిగా సంచరిస్తున్నాడు.” “అవునా”“అవునమ్మా! అన్నావదినలను కంటికి రెప్పలా కాపాడుతున్నాడమ్మా లక్ష్మణుడు.

(దుగరా రేపటి సంచికలో)

తుమ్ములు వెంటనే ఆగిపోవాలంటే..

వర్షాల కారణంగా వాతావరణంలో మార్పులు వస్తాయి. దీంతో ఎలర్జీకి గురవుతుంటారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, తుమ్ములు బారిన ఎక్కువగా పడుతుంటారు. అసలే కరోనా. ఈ టైంలో వీటిలో ఏ ఒక్కదానికి గురైనా ప్రమాదమే. అందుకే జాగ్రత్తగా ఉండాలి. జలుబు చేసేలా ఉంది కదా అని వెంటనే టాబ్లెట్ వేసుకోకుండా ఈ చిన్న చిట్కా ఫాలో అయిపోండి. అదే వంటింట్లో దొరికే మెంతులు. మరి దీంతో ఎలా చేయాలో తెలుసుకోండి. మెంతులు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో అందరికీ తెలిసిందే. అయితే ఇవి ఎలర్జీకి గురై వచ్చే తుమ్ములను సైతం ఆపేస్తాయి. మెంతులు, మిరియాలు, వాము. ఈ మూడింటినీ సమానంగా తీసుకొని పొడి చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఎయిర్‌టైట్ కంట్రైనర్‌లో స్టోర్ చేసి పెట్టుకోవాలి. ఉదయాన్నే ఒక తమలపాకు తీసుకొని అందులో ఒక గ్రా. మెంతులు, వాము, మిరియాల చూర్ణాన్ని అర టీస్పూన్ తీసుకోవాలి. దీంతోపాటు తేనె కూడా కలిపి ఆకును చుట్టి నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల తుమ్ములు ఆగిపోవడంతోపాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మెంతులు ఉట్టు పెరుగుదలకు దోహదపడుతుంది. ఉసిరిక, మినుములు, మెంతుల పొడిని రాత్రంతా నానబెట్టి నిమ్మరసం వేయాలి. ఈ మిశ్రమాన్ని మరుసటి ఉదయం తలకు పట్టించి రెండు గంటల తర్వాత మేలైన షాంపూతో స్నానం చేస్తే జుట్టు ఒత్తుగా, దృఢంగా పెరుగుతుంది. అయితే ఈ పద్ధతిని గర్భిణీ స్త్రీలు పాటించకపోవడం మంచిది. మెంతులు, శొంఠి పొడిని తేనెతో కలిపి తీసుకుంటే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీనివల్ల మంచి కొలెస్ట్రాల్ పెరిగి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. కీళ్ల నొప్పులు, కండరాల సమస్యలకు మెంతులు మేలు చేస్తుంది.

పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరగాలంటే..

చిన్నారులకు సహజంగానే రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అందుకనే వారికి త్వరగా వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా ఈ సీజన్‌లో దగ్గు, జలుబు, జ్వరం వస్తుంటాయి. అయితే మన ఇంట్లో ఉండే సహజ సిద్ధమైన పదార్థాలను వారికి రోజూ తినిపిస్తే చాలు.. దాంతో వారి రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయి. మరి ఆ పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసు కుందామా..!చిన్నారులకు నిత్యం పెరుగును కచ్చితంగా తినిపించాలి. దీంతో వారి శరీరంలో ఉండే చెడు బాక్టీరియా నశిస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. పేరుగులో ఉండే కాల్షియం పిల్లల ఎముకలను దృఢంగా చేస్తుంది. నిమ్మజాతికి చెందిన నారింజ, బత్తాయి తదితర పండ్లను చిన్నారులకు ఇవ్వడం వల్ల వాటిలో ఉండే విటమిన్ సి పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దగ్గు, జలుబు, జ్వరం వంటి శ్వాసకోశ వ్యాధులను రాకుండా చూస్తుంది. పిల్లలకు రోజూ జీడిపప్పు, బాదం, పిస్తాపప్పు తదితర నట్స్‌ను తినిపించడం వల్ల వాటిలో ఉండే పోషకాలు వారిలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే పిల్లలు బలంగా తయారవుతారు. వారికి సంపూర్ణ పోషణ లభిస్తుంది. అనారోగ్యాలు రాకుండా ఉంటాయి. పిల్లలకు విటమిన్ ఎ, జింక్ సమృద్ధిగా లభించాలంటే వారికి నిత్యం క్యారెట్లను తినిపించాలి. వీటితో కంటి చూపు మెరుగు పడుతుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరిగి ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి.

ఆ.వె .

కూడునేనె., నేనెగూడు కట్టెనునేనె
బట్టయేను మోసె పాడి నేనె
ఆయువులను ప్రాణ
వాయువు లనునేనె!
అట్టి చెట్టు గొప్ప
దనగ లేమ!

- మల్లాది సోమేశ్వర శర్మ,
9603995769



సినిమా వార్తలు

సినీ జర్నీ.. ఓ కలలా ఉంది

కన్నడ భామ రష్మిక తెలుగులోకి వచ్చిన అతి కొద్దికాలంలోనే టాప్ హీరోయిన్ లిస్ట్‌లోకి వెళ్ళిపోయింది. ఈ ఏడాది వరస హిట్స్‌తో జోరు మీదున్న రష్మిక మందన్న పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్‌కి వెళ్తుంది. అయితే తాను కెరీర్ మొదలు పెట్టిన కొత్తల్లో అంటే క్విరిక్ పార్టీ విడుదలై సూపర్ హిట్ అయినప్పుడు తెలుగు నుండి మంచి ఆఫర్స్ తలుపు తడితే... అప్పటికే రష్మిక సినిమాలు మానేద్దామని డిసైడ్ అయ్యిందట. తెలుగులో నటించడం అనేది అసలు సాధ్యం కాదనుకున్నాను. ఎందుకంటే తెలుగు భాష నాకు పరిచయం లేని భాష, దానితో తెలుగు వైపు రావాలన్న కోరిక, ఇంట్రెస్ట్ కూడా లేదని చెబుతుంది.ఇక క్విరిక్ పార్టీ విజయం తర్వాత ఉత్సాహంతో ముందు కన్నడ సినిమాలు ఒప్పుకున్నాను. కాబట్టే రెండేళ్ల పాటు తెలుగు వైపు చూడలేదు. అయితే కొన్ని రోజుల తర్వాత క్విరిక్ పార్టీ సినిమా చూసిన వెంకీ కుడుముల 'ఛలో' సినిమా అవకాశం ఇవ్వగా.. 'ఛలో' సినిమాలో నా పాత్ర నచ్చి నేను ఆ సినిమా ఒప్పుకున.. అలా తెలుగు సినిమాల్లోకి ఎంటర్ అయ్యాను అని రష్మిక చెప్పుకొచ్చింది. తర్వాత వరస విజయాలతో తెలుగులో జెండా పాతేశాను అంటుంది. అలా తెలుగు లోకి వచ్చిన తనకి ఇప్పుడు ఆ జర్నీ చూస్తే ఓ కలలా అనిపిస్తుందని రష్మిక తెలిపింది.

'ఆర్ఆర్ఆర్, బ్రహ్మాస్త్ర'లో అలియా ఉందిగా..!

సుశాంత్ సింగ్ రాజ్ పుత్ మరణించినా ఆయన నటించిన దిల్ బెచారా ట్రైలర్ రికార్డులు సృష్టించింది. సుశాంత్ మరణానికి కారణమంటూ బాలీవుడ్ నెపోటిజంపై సుశాంత్ సింగ్ రాజపుత్ అభిమానులు విరుచుకుపడుతున్నారు. అందుకే సినీ నేపథ్యం వున్న వారిని ఆడుకుంటున్నారు. అందులో భాగంగానే సడక్ 2 ట్రైలర్‌కి సోషల్ మీడియాలో చుక్కలు చూపెట్టారు. మహేష్ భట్ దర్శకనిర్మాతగా అలియా భట్ హీరోయిన్‌గా నటించి సడక్ 2 ట్రైలర్ బాగున్నప్పటికీ సుశాంత్ సింగ్ అభిమానులు ఆ ట్రైలర్‌ని డిస్ లైక్స్‌తో హోరెత్తించారు. రెండు రోజులుగా సడక్ 2 ట్రైలర్ పై హాట్ హాట్ చర్చలు జరుగుతున్నప్పటికీ.. సడక్ 2 ట్రైలర్‌ని అట్టర్ ఫ్లాప్ చేశారు.అయితే ఇప్పుడు అలియా భట్ నటిస్తున్న సినిమాలపై సుశాంత్ సాంగ్ ఆత్మహత్య ఎఫెక్ట్ పడేలా ఉంది. అందుకే సడక్ 2 ట్రైలర్ తోనే వాళ్ళ ప్రతాపం చూపించారు. ఇక అలియా భట్ ఫ్యూచర్ ప్రాజెక్ట్స్ మీద కూడా ఆ ఎఫెక్ట్ పడుతుందేమో అని దర్శకనిర్మాతల టెన్షన్. అందులో అలియా భట్ అన్ని పెద్ద ప్రాజెక్ట్స్‌లోనే నటిస్తుంది. 'బ్రహ్మాస్త్ర, అయితే హీరోల అభిమానులు అలియా భట్ వలన క్రేజ్ వస్తుంది అనుకుంటే ఇప్పుడు అలియా భట్ వలన తమ హీరోలకు ఎక్కడ నష్టం కలుగుతుందో అని టెన్షన్ పడుతున్నారు. అయితే కరోనా లాక్‌డౌన్ వలన అలియా భట్ నటిస్తున్న సినిమాలన్ని వచ్చే ఏడాది చివరికి వెళ్లినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఈలోపు సుశాంత్ సింగ్ రాజ్ పుత్ మరణం మరుగున పడిపోతుంది. సో అలియా భట్ ఫ్యూచర్ ప్రాజెక్ట్స్ గురించి బాధపడక్కర్లేదు.

బన్నీ అస్సలు తగ్గడం లేదు..!

సుకుమార్ 'పుష్ప' సినిమాలో అల్లు అర్జున్ ఊర మాస్ లుక్‌లో లారీ డ్రైవర్ గెటప్‌లో కనిపించబోతున్నాడనేది 'పుష్ప' పాన్ ఇండియా లుక్‌లోనే రిలీజ్ అయ్యింది. అందుకే బన్నీ లాంగ్ హెయిర్, గడ్డం పెంచాడు. లాక్‌డౌన్‌లోనూ అల్లు అర్జున్ పుష్ప లుక్‌నే మెయింటైన్ చేస్తున్నాడు. అయితే బన్నీ అందరిలా ఇంట్లోనే ఉండి సీక్రెట్‌గా లుక్ మెయింటైన్ చేయకుండా.. వాకింగ్, జాగింగ్ అంటూ బయటికి వస్తున్నాడు. పుష్ప లుక్‌లోనే బన్నీ కంటిన్యూ అవుతున్నాడు అని మరోసారి రివీల్ అయ్యింది. మొగా డాటర్ నిహారిక ఎంగేజ్మెంట్‌లో అల్లు అర్జున్ పుష్ప లుక్ లోనే కనిపించడం కాదు... మాంచి ఫిట్నెస్ మెయింటైన్ చేస్తున్నట్లుగా అదిరిపోయే లుక్‌లో కనిపించాడు. అయితే సుకుమార్ 'పుష్ప' సినిమాలో అల్లు అర్జున్‌ని సిక్స్ ప్యాక్ లుక్‌లో చూపించబోతున్నాడనే న్యూస్ ఫిలింసర్కిల్స్‌లో నడుస్తుంది. గతంలో పవన్ నేనొక్కడినే సినిమాలో మహేష్ చేత సుకుమార్ సిక్స్ ప్యాక్ బాడీని రెడీ చేయించాడు. కానీ మహేష్ లుక్‌లో ఉన్న ఇబ్బందుల వలన మహేష్ సిక్స్ ప్యాక్ బాడీని సినిమాలో చూపించలేదు. కానీ పుష్పలో అల్లు అర్జున్ సిక్స్ ప్యాక్ లుక్ లో కండలు తిరిగిన యంగ్ లారీ డ్రైవర్‌గా అదరగొట్టబోతున్నాడనే టాక్ వినబడుతుంది. మరి అల్లు అర్జున్ వాకింగ్, జాగింగ్‌లో నార్మల్ గా కనబడుతున్నప్పటికీ.. జిమ్‌లో సిక్స్ ప్యాక్ లుక్ ట్రై చేస్తున్నాడని.. దాని కోసం జిమ్ ట్రైనర్‌ని కూడా పెట్టుకున్నాడని టాక్. అందుకే పుష్పలో నిజంగానే బన్నీ సిక్స్ ప్యాక్ లుక్‌లో కనిపిస్తాడేమో అని అంటున్నారు.

మరోసారి అదృష్టం పట్టినట్లే..!

రకుల్ ప్రీత్‌కి అవకాశాలు లేవు, రావడం లేదనేది జగమెరిగిన సత్యమే. కానీ రకుల్ అలా అంటే ఒప్పుకోదు. తానే సినిమా షూటింగ్స్ కి కాస్త బ్రేక్ ఇద్దా అంటూ చెప్పుకుంటుంది. అయితే తాజాగా రకుల్‌కి తమిళనాట కమల్ హాసన్ ఇండియన్ 2 లోను, తెలుగులో నితిన్ – చందు మొండేటి సినిమాలో నటిస్తున్నాగా వార్తలు వస్తున్నాయి. అయితే కొన్నాళ్లుగా అవకాశాలు లేని రకుల్ కి పవన్ కళ్యాణ్ – క్రిష్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమాలో ఓ మంచి ఆఫర్ వచ్చింది అనే టాక్ నడుస్తుండగా.. ఇప్పుడు మరో కుర్ర హీరోకి రకుల్ ఓకే చెప్పినట్లుగా టాక్. అది కూడా మొదటి సినిమా ఉప్పెనతో వెండితెరకు పరిచయమైన వైష్ణవ్ తేజ్‌తో రకుల్ నటించబోతుంది అనే టాక్ సోషల్ మీడియాలో వినబడుతుంది. ఉప్పెన సినిమా షూటింగ్ కంప్లీట్ అయినా... కరోనాతో ఇంకా రిలీజ్ కానీ వైష్ణవ తేజ్ సినిమా ఎప్పుడు విడుదలవుతుందో అనేది క్లారిటీ లేదు. అయితే వైష్ణవ్ తేజ్ సెకండ్ మూవీలో రకుల్ హీరోయిన్ అంటున్నారు. అయితే వైష్ణవ్ తేజ్ రెండో సినిమాని పవన్ దర్శకుడు క్రిష్‌తో చేస్తున్నాడు. క్రిష్ కూడా పవన్ సినిమాకి భారీ గ్యాప్ రావడంతో ఈలోపు వైష్ణవ తేజ్‌తో ఓ మూవీ ప్లాన్ చేసాడు. ఆ సినిమాలో రకుల్‌ని హీరోయిన్‌గా తీసుకుంటున్నాడట క్రిష్. మరి పవన్ సినిమాలోనూ, ఆయన మేనల్లుడు సినిమాలోనూ రకుల్‌కి ఒకేసారి అవకాశం రావడం నిజంగా రకుల్ అదృష్టమే.

మోహన్ బాబు కొత్త చిత్రం సన్ ఆఫ్ ఇండియా..

సీనియర్ నటుడు మోహన్ బాబు కొత్త చిత్రాన్ని ప్రకటించాడు. 74వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సన్ ఆఫ్ ఇండియా పేరుతో ట్రైటిల్ పోస్టర్ తో వచ్చాడు. గాయత్రి తర్వాత మహానటి సినిమాలో ఎస్వీ రంగారావుగా కనిపించాడు. అనంతరం మోహన్ బాబు వెండితెర మీద మళ్ళీ కనిపించలేదు. ప్రస్తుతం తమిళ నటుడు సూర్య నటిస్తున్న ఆకాశం నీ హద్దురా చిత్రంలో కీలక పాత్రలో చేసాడు. ఈ చిత్రం కరోనా కారణంగా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాలేదు.తాజాగా సన్ ఆఫ్ ఇండియా అంటున్నాడు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో రచయితగా పనిచేసి దర్శకుడిగా మారిన డైమండ్ రత్నబాబు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. మోహన్ బాబు స్వంత బ్యానర్ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. పోస్టర్ నీ చూస్తుంటే ఈ చిత్రం సమాజానికి సందేశాన్నిచ్చే విధంగా ఉంటుందని తెలుస్తుంది. ఒకవైపు మాత్రమే కనిపిస్తున్న మోహన్ బాబు మొహంలో ఉక్రోషం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. మరి సన్ ఆఫ్ ఇండియాగా మోహన్ బాబు పాత్ర ఏ అంశాలని చూపిస్తుందో చూడాలి. సాంకేతిక నిపుణులు, ఇతర నటీనటులు ఎవరనేది త్వరలో ప్రకటిస్తారట.

మిస్ ఇండియా వచ్చేస్తోంది..

సినిమా థియేటర్లు మూతబడి ఇప్పటికి నాలుగున్నర నెలలు అవుతుంది. ఇంకా ఎప్పుడు తెరుచుకుంటాయో తెలియని పరిస్థితి. కరోనా మొదలు కాకముందు రిలీజ్ కి రెడీగా ఉన్న చిత్రాలన్నీ వాటి రిలీజ్ డేట్లని వాయిదా వేసుకున్నాయి. కాలం గడుస్తూనే ఉన్నా ఎలాంటి మార్పు రాకపోవడంతో ఇక చేసేదేమీ లేక ఓటీటీ వేదికగా తమ సినిమాలని రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే చాలా చిత్రాలు ఓటీటీలో రిలీజ్ అయ్యాయి. తెలుగులో అమృతరామమ్ మొదలుకుని మొన్న వచ్చిన ఉమామహేశ్వర ఉగ్రరూపస్య వరకూ ప్రేక్షకులని ఓటీటీ ద్వారా పలకరించాయి. అయితే ఇలా ఓటీటీలో రిలీజ్ అయిన చిత్రాలన్నింటిలోకి ఎక్కువ ఆసక్తి కలిగించిన చిత్రం పెంగ్విన్. మహానటి సినిమాతో ఎంతో పేరు తెచ్చుకున్న కీర్తి సురేష్ నటించిన పెంగ్విన్, ఓటీటీలో విడుదల అవుతుందని తెలిసినప్పుడు అంతా ఆసక్తిగా చూసారు. కానీ ఆ సినిమా అనుకున్నంతగా ప్రేక్షకులని అలరించలేకపోయింది. ఈజాతా కీర్తి సురేష్ మరో చిత్రం ఓటీటీలో రిలీజ్ అవబోతుంది. మిస్ ఇండియా ట్రైటిల్ తో తెరకెక్కిన ఈ చిత్రం నెట్ ఫ్లిక్స్ ద్వారా స్ట్రీమింగ్ అవనుంది. ఈ మేరకు అధికారికంగా ప్రకటన రాసప్పటికీ చిత్ర నిర్మాత మహేష్ కోనేరు నెట్ ఫ్లిక్స్ కి స్ట్రీమింగ్ హక్కులని అమ్మేసారని టాక్. మరి ఈ సినిమాతోనైనా కీర్తి సురేష్ కి ఓటీటీలో సరైన హిట్ పడుతుందేమో చూడాలి. నెట్ ఫ్లిక్స్ ఏ సినిమాకీ సరైన ప్రమోషన్ చేసినట్టు కనిపించలేదు. మరి కీర్తి సురేష్ మిస్ ఇండియాకి ఏ మేరకు ప్రచారం చేస్తారో..!

నేను డబ్బు మనిషిని కాను..

చాలామంది హీరోయిన్స్ భారీ పారితోషకం ఇస్తున్నారంటే ప్రాధాన్యం లేని రోల్స్ చేయడానికి సిద్ధమవుతుంటారు. కానీ రాశి ఖన్నా అలా కాదట. పాత్ర నచ్చితే పారితోషకం తక్కువైనా పర్లేదట.. అదే పాత్ర నచ్చకపోతే ఎంతిస్తానన్నా చెయ్యనంటుంది. కరోనా ఎఫెక్ట్‌తో ఇంటికే పరిమితమైన రాశి ఖన్నాని పారితోషకం ఎక్కువ ఇస్తానంటే టెంప్ట్ అయి చేసిన సినిమాలేమైనా ఉన్నాయా అని అడిగితే.. నేను అలాంటి పిచ్చి పని ఎప్పుడూ చెయ్యను అంటుంది. ఎందుకంటే రాశి ఖన్నా డబ్బు మనిషి కాదు. కథ నచ్చితేనే సినిమా.. కథ నచ్చలేదంటే పది కోట్లు ఇస్తానన్నా సినిమా చెయ్యను అంటుంది. అదే గనక సినిమా కథ నచ్చితే నిర్మాత పారితోషకం తక్కువ అంటే.. బడ్జెట్ ని బట్టి ఇస్తా అంటే చేస్తానని.. నటులకు ఆత్మ సంతృప్తి ముఖ్యం అంతేకాని.. డబ్బు ముఖ్యం ఉండకూడదు అంటుంది. నేనెప్పుడూ డబ్బుకి రెండో ప్రాధాన్యతే ఇస్తాను అంటుంది. మరి కథల ఎంపికలో అంత జాగ్రత్తగా ఉంటే.. మీకు ఫ్లాప్స్ ఎందుకు గురవుతున్నాయి అని నన్ను మీరు అడగొచ్చు.. కానీ కొన్ని కథలు విన్నప్పుడు బాగానే ఉంటాయి.. అయితే అవి తెర పైన చూసేసరికి మరోలా మారిపోతుంటాయి అని అంటుంది రాశి ఖన్నా.

తిరుపతి, నెల్లూరు, కర్నూలు, కడప

ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయం

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్ బి. అంజాద్బాష

కడప, వార్తావళి, సెప్టెంబర్ 16 : ప్రజల సహాయ సహకారాలతో కడప పట్టణాన్ని సుందరనగరంగా తీర్చి దిద్దడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి. అంజాద్బాష పేర్కొన్నారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి వర్యులు లోతట్టు ప్రాంతాలైన మృత్యుంజయకుంట, ఖలీల్ నగర్, కుమ్మరికుంట, ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమని... ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. గత మూడు నాలుగు రోజులనుంచి పడుతున్న భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలైన లోహియానగర్, మృత్యుంజయ కుంట, ఖలీల్ నగర్, కుమ్మరికుంట ప్రాంతాలలో వర్షపు నీరు రోడ్ల పైకి రావడం జరిగిందన్నారు. దీంతో నేడు మృత్యుంజయకుంట, ఖలీల్ నగర్, కుమ్మరికుంట, ప్రాంతాలలో పర్యటించి ప్రజల సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యంగా మెయిన్ స్ట్రాంగ్ వాటర్ డ్రెన్ లన్నీ ఆక్రమణలకుగురి కావడంతో వర్షపు నీరంతా రోడ్లపైకి రావడం జరిగిందన్నారు. ఎక్కడైతే పెద్ద పెద్ద డ్రెన్ లు, కల్వర్టులు ఆక్రమణకు గురయ్యాయో వెంటనే అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించాలని ఆదేశించడం జరిగిందన్నారు. డ్రెన్ లన్నీ ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ డీసెల్ట్ చేయాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లవన్న, ఎస్ ఇ సత్యనారాయణ, ఎం హెచ్ ఓ శ్రీనివాసులు రెడ్డి, శానిటరీ సిబ్బంది, 11వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి లలిత, ఇంచార్జ్ విజయభాస్కర్ వర్మ, 31 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అబ్జుతుల్లా, 34 వ డివిజన్ ఇంచార్జి అక్బర్, అరుణ్ బాబు, మౌలాలి, సందాని, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జిల్లాలో భూ ఆక్రమణలు

మైదుకూరు, వార్తావళి, సెప్టెంబర్ 16 : జిల్లాలోని మైదుకూరు నియోజకవర్గంలోని కోట్లాది రూపాయలు విలువ చేసే అటవీ భూములను వంద ఎకరాలను వైసీపీ ఎమ్మెల్యే రఘురామరెడ్డి కబ్జా చేశారని టీడీపీ మైదుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆరోపించారు చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం ప్రోత్సహించే దిశగా వ్యవహరిస్తోందని మండి పడ్డారు. బుధవారం టీడీపీ ఆధ్వర్యంలో భూ ఆక్రమణలపై మీడియా పరిశీలన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీఎం సొంత జిల్లాలో వైసీపీ నేతలు యథేచ్ఛగా భూ ఆక్రమణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ప్రచారాలు చేయడంలో ఆర్భాటాలు ఆచరణలో కనబడకపోవడం కంచె చేను మేసిన విధంగా ఉందన్నారు. మైదుకూరు నియోజకవర్గంలో పేదలకు చెందాల్సిన 100 ఎకరాల ప్రభుత్వ భూమిని స్థానిక ఎమ్మెల్యే రఘురామరెడ్డి ఆక్రమించి వ్యవసాయానికి అనుగుణంగా మార్చుకోవటమే కాక ఆక్రమిత భూమికి పెన్సింగ్ చేశారన్నారు. మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం మాహూపల్లె రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 11 మైదుకూరు రూరల్ మండలం సర్వే నెంబర్లు 506,507 వంద ఎకరాలు ఆక్రమించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గన్నేపాటి మల్లేష్, టీడీపీ బీసీ నేత యాలగిరి రామ ప్రసాద్,స్థానిక టి డిపి నాయకులు శివరాం, జయరామ్, నాగమోహన్, శేఖర్,నంబ టూరు సురేష్,గంట వెంకటేశ్వర్లు,రఘు తదితరులు పాల్గొన్నారు.

మహాలయ అమావాస్యకు విశేష ప్రాముఖ్యత



మహాలయ అమావాస్య నాడు పితృదేవతలు తమ సంతతి ద్వారం దగ్గరే నిలబడతారు. ఆ రోజు వారికి శ్రాద్ధ కర్మ నిర్వర్తించక పోతే దీవనకు బదులుగా శపించి వెళ్ళిపోతారు. నిజానికి, ప్రతి మాసంలోను అమావాస్య, పితరుల పుణ్య తిథిగా భావించబడినా, మహాలయ అమావాస్యకు విశేష ప్రాముఖ్యత ఉంటుంది. ఈ రోజు సమస్త పితృదేవతా విసర్జనం జరుగుతుంది. తమ పితరుల పుణ్య తిథి వివరాలు తెలియనివారు, పితృ పక్షం లో ఆ తిథి నాడు కారణవశాన శ్రాద్ధం పెట్టలేనివారు మహాలయ అమావాస్య నాడు శ్రాద్ధం, దానం, తర్పణం చేస్తారు. ఎవరూ శ్రాద్ధ విముఖులు కాకూడదు.శ్రాద్ధ మహిమను శాస్త్రాలు విస్తృతంగా పేర్కొన్నాయి. శ్రాద్ధం చేయటం వల్ల సంతానం ప్రాప్తిస్తుందని స్కాంద పురాణం లో చెప్పబడింది. ఆదర పూర్వకం గా శ్రాద్ధ కర్మతో సంతోషపిడితే వారు తమ సంతత వారి ఆయువు, విద్య ధనం, సంతానం, సమస్తం కలిగి ఉండేట్టు ఆశీర్వదిస్తారు. శ్రాద్ధ కర్మ లో నువ్వులు, గూడమిశ్రిత అన్నం సమర్పించిన దానం అక్షయం అవుతుంది. అన్ని దానాల లోను అన్న దానం ప్రధానమైనది, అన్నదానం ఎవ్వుడు చేసిన మంచి ఫలితాన్నే ఇస్తుంది, కాని ఈ మహాలయపక్షం లో చేసే అన్నదానం వలన అనంతకోటి యజ్ఞ ఫలితం ప్రాప్తిస్తుంది. అలాగే మఖ నక్షత్రం పితరులకు సంబంధించింది కనుక ఆ రోజు చేసిన శ్రాద్ధ కర్మ అక్షయఫలన్నిస్తుంది. ఏ రోజు శ్రాద్ధ కర్మ చేస్తే ఎటువంటి ఫలితం లబిస్తుందని వివిధ పురాణాల ఆధారంగా తెలుసుకోవచ్చు.

మోడీ జీవిత విశేషాల చిత్ర ప్రదర్శన

రాజంపేట, వార్తావళి, సెప్టెంబర్ 16: కడప జిల్లా రాజంపేట ఆర్.వి.ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ జీవిత విశేషాలకు సంబంధించిన చిత్ర ప్రదర్శను బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, అసెంబ్లీ ఇంచార్జి పొతుగుంట రమేష్ నాయుడు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అతి సామాన్యమైన కుటుంబంలో జన్మించి, టీ కొట్టులో పనిచేస్తూ అంచలంచలెలుగా ఎదిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా గత డెబ్బై సంవత్సరాల నుంచి పరిష్కారంగాని సమస్యలన్నింటినీ పరిష్కరించారని.అందులో ముఖ్యమైనవి 370 ఆర్టికల్, జమ్మూ కాశ్మీర్ సమస్య, అయోధ్య రామమందిరం.ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేస్తున్న గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రాజు,ఓ.బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పట్టుపోగుల ఆదినారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజేంద్ర బాబు, పట్టణ అధ్యక్షులు ఎం. వెంకట్ సుబ్బయ్య నాయుడు,మండల అధ్యక్షులాలు బి ప్రభావతి, బీజేవైయం రాష్ట్ర కార్యదర్శి గుణవర్ధ, మాజీ మండల అధ్యక్షులు పి పాపయ్య,మండల ప్రధాన కార్యదర్శి ఎం.చేణుగోపాల్ నాయుడు, డాక్టర్ రేణు ప్రసాద్, నరసింహరాజు ,సుబ్రహ్మణ్యం రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

బుధవారం చిత్తూర్ డివిషన్, జీ.డీ.నెల్లూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వై.ఎస్.ఆర్.ఆసరా కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఏక్సిస్, వాణిజ్య పన్నుల శాఖా మాత్యులు కె.నారాయణ స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎమ్.పీ.డీ.ఓ. శ్రీదేవి, మండల స్థాయి అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

– వార్తావళి, నెల్లూరు

సచివాలయాల పోస్టుల భర్తీలో జాగ్రత్తలు తీసుకోవాలి

చిత్తూరు, వార్తావళి, సెప్టెంబర్ 16 : కరోనా నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాల పోస్టుల భర్తీలో జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల పోస్టుల భర్తీపై మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు మాట్లాడారు. ఈనెల 20 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 16,208 పోస్టులకు 10,56,931 మంది దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. కరోనా నేపథ్యంలో సచివాలయ పోస్టుల భర్తీలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కరోనా పాజిటివ్ అభ్యర్థులకు ఐసోలేషన్ రూమ్‌లు సిద్ధం చేశామని, పీపీఈ కిట్‌లతో ఐసోలేషన్ రూమ్‌లో ఇన్విజిలేషన్ ఉంటుందన్నారు. పరీక్షల్లో ఎలాంటి ఆటంకం కలగకుండా, అభ్యర్థులకు అసౌకర్యం లేకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లు, ఎస్పీలను మంత్రులు ఆదేశించారు.

నేతలపై కేసులు.. ఇక జెట్ స్పీడు

ప్రజాప్రతినిధులపై నమోదయ్యే కేసులు సత్వరమే విచారించేలా కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. ప్రతినిధులపై నమోదయ్యే కేసులను వేగంగా విచారించేందుకు వీలుగా ఫాస్ట్ ట్రాక్ ట్రయల్స్ కు కేంద్రం సానుకూలంగా ఉందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బుధవారం సుప్రీం కోర్టు ధర్మాసనానికి నివేదించింది. నేతలపై కేసుల సత్వర విచారణ కోసం కాలవ్యవధిని నిర్ణయించవచ్చు.. ఈ విషయంలో సుప్రీం కోర్టు ధర్మాసనం తీసుకునే ఏ నిర్ణయానికైనా కేంద్రం సానుకూలంగా ఉందని తుషార్ మెహతా అత్యున్నత న్యాయస్థానానికి తెలిపింది. 2015లో సుప్రీం కోర్టు ప్రజాప్రతినిధులపై నమోదైన కేసులను ఏడాదిలోగా విచారణ పూర్తి చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఐదేళ్ల తర్వాత అంటే 2020 నాటికి కూడా అవేం కాకపోవడంపై దాఖలైన పిటిషన్ ను సుప్రీం కోర్టు విచారిస్తోంది. ఈ విచారణలో భాగంగా కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. సెప్టెంబర్ తొలివారంలో సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలపై స్పందించిన కేంద్రం ప్రజాప్రతినిధులపై నమోదయ్యే కేసులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు సుముఖత వ్యక్తం చేసింది. దీంతో ఈ విషయంలో సుప్రీం కోర్టు త్వరలోనే కీలక తీర్పు వెలువరించే అవకాశాలున్నాయి.

గ్రామ/ వార్డు సచివాలయ పరీక్షలను విజయవంతంగా నిర్వహించండి

చిత్తూరు, వార్తావళి, సెప్టెంబర్ 16 : ఈ నెల 20 నుండి 26 వ తేది వరకు జరిగే గ్రామ/ వార్డు సచివాలయ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు. బుదవారం ఉదయం తాడేపల్లి పంచాయతీ రాజ్ కమిషనరేట్ కార్యాలయం నందు గ్రామ/ వార్డు సచివాలయాల పోస్టుల భర్తీ పై ఈ నెల 20 నుండి 26 వ తేదీ వరకు నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణ కు సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి లతో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మాత్యులు, రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు బొత్స సత్యనారాయణతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మాత్యులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి దిశా నిర్దేశాల ప్రకారం రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, అవినీతి రహితంగా వారి గుమ్మం వద్దకే చేర్చేందుకు గ్రామ/ వార్డు సచివాలయ వ్యవస్థలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, గత ఏడాది అక్టోబర్ 2 నుండి అమలులోకి వచ్చిన గ్రామ/ వార్డు సచివాలయ వ్యవస్థ తన సేవల ద్వారా జాతీయ, అంతర్జాతీయ మన్ననలను అందుకుందని, రాష్ట్ర వ్యాప్తంగా 11,162 గ్రామ సచివాలయాలు, 3786 వార్డు సచివాలయాలు పనిచేస్తున్నాయని, గత ఏడాది 1,26,728 ఉద్యోగాలకు పోటీ పరీక్షలను అత్యంత పారదర్శకంగా విజయవంతంగా నిర్వహించామని, ఇంకా గ్రామ/ వార్డు సచివాలయాలలో 13 శాఖలలో 16,208 ఖాళీ పోస్టుల భర్తీ నిమిత్తం10, 56,931 మంది ధరఖాస్తు చేసుకున్నారని, ఈ నెల 20 నుండి 26 వరకు వీరందరికి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్.పి. సెంథిల్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ (అభి వృద్ధి) వి.వీరబ్రహ్మం, జిల్లా జాయింట్ కలెక్టర్ (సంక్షేమం) పి.ఆర్.చంద్ర మౌళి,డి.ఆర్.ఓ యం.ఎస్.మురళిలతో పాటు డ్వామా పి.డి చంద్ర శేఖర్, జెట్.పి.సి.ఈ.ఓ ప్రభాకర్ రెడ్డి,డి.ఏం అండ్ హెచ్ ఓ డాక్టర్ పెంచలయ్య, డి.ఈ.ఓ నరసింహారెడ్డి, ఇతర సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నగరపాలక సంస్థ కమిషనర్ గిరీష

తిరుపతి, వార్తావళి, సెప్టెంబర్ 16 : వై.ఎస్.ఆర్. ఆసరా వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన బుధవారం నాడు నగరపాలక సంస్థ పరిధిలోని ముత్యాలరెడ్డి పల్లి కూడలి జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గారు, నగరపాలక సంస్థ కమిషనర్ గిరీషాగారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే, కమిషనర్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజనుద్దేశించి కమిషనర్, ఎమ్మెల్యే ప్రసంగించారు. అనంతరం లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే మహిళ సంఘాలతో కలసి ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, రంగులు చల్లుకుని సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వై.ఎస్.ఆర్ ఆసరా వారోత్సవాలు సంబరాలు పాల్గొన్న అక్క చెల్లెమ్మలకు ఆర్థికంగా ఎదగాలని మా పార్టీ సిద్ధాంతం అని తెలియజేశారు. గత ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రభుత్వాన్ని అన్ని విధాల అప్పుల పాలు చేసి, అక్క చెల్లెమ్మలకు సైకిల్ లు, కంప్యూటర్లు, సెల్ ఫోన్లు, ఇల్లు కట్టిస్తా అని మొదలుగు వాటిని ఇస్తానని నమ్మబలికి ఏమి చేయకుండానే గద్దె దిగి, నేడు మన ప్రభుత్వం వచ్చినాక అన్ని విధాల ఆదబిద్దలకు లబ్ది చేస్తూవుంటే, ప్రభుత్వం వారు ఇంటి పట్టాలు ఇస్తా ఉంటే కోర్టుకు పోయి అడ్డగించిన చంద్రబాబు, నేడు సీఎంని విమర్శిస్తున్నారని తెలియజేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చాక ప్రతి కుటుంబ సభ్యులకు జగనన్న లక్షాధికారి చేయడమే జగనన్న లక్ష్యం, వైయస్ఆర్ ఆసరా సొమ్ము మొదటి విడతలు మన సంఘాలు ఖాతాలకు గత వారం జమ చేయడం జరిగిందని, కరోనా కష్టకాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్న సమయంలో కూడా జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి దీని ద్వారా ఆర్థికలబ్ధిని చేకూర్చారు. ఈ సమావేశంలో తిరుపతి శాసనసభ్యుడు భూమన కరుణాకర్ రెడ్డి వారితో పాటు నగరపాలక సంస్థ కమిషనర్ గిరీష, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి, నగర పాలక సంస్థ అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు ఎస్. కె. బాబు, ముద్ర నారాయణ, రాజేంద్ర, శ్రీదేవి, మెప్మా అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

బుడుగుగాడికి అరవై ఐదేళ్ళు

మన బుడుగ్గాడికి అరవై నాలుగు నిండి అరవై అయిదేళ్ళు వచ్చేసాయిని మీకు తెల్సా... అసగా ఈ సంవత్సరం షష్టి పూర్తి అయి ఆపైన నాలుగేళ్లు కూడా పూర్తయ్యాయి అన్నమాట. ఇంతకీ మీ ఇళ్లలో బుడుగు పుస్తకం ఉందా లేదా? రామాయణం , భగవద్గీత , భాగవతం, భరతం ఇణ్ణాది పుస్తకాలూ ఎంత ముఖ్యమో మన ఇళ్లలో అల్లరి కృష్ణుడంతటి వాడైన బుడుగు పుస్తకమూ ఉండాలి సుమీ ! బుడుగుకి వయసెక్కడ పెరుగుతోంది.. ఇంకో వందేళ్ళు దాటినా వాడు మన అందరికీ బుడుగే.. మనం కూడా చిన్నప్పుడు బుడుగులమే.. కానీ మనకు వయసు పెరిగినా ఈ బుడుగ్గాడి అల్లరికి మాత్రం అస్సలు పెరుగదు. బహుశా అమృతం తాగాడేమో? లేదా మన బుడుగు వెంకట రమణ గారు అమృతం లో తన కలం అద్ది మరీ వ్రాసారేమో? అలాగే బాపు గారు కూడా అమృతంతో కుంచెనద్ది గీసారేమో? అందుకే వీడు నిత్య నూతనుడు ..అంటే ఎవర్ గ్రీన్ అంటాము కదా అలా అన్నమాట. బొమ్మని, బాబాయిని, విశ్వనాథాన్ని .. పక్కింటి పిన్ని గారిని.. జట్కా వాడిని, రాధను.. గోపాలాన్ని.. చివరకు తన చిన్ని గర్ల్ ఫ్రెండ్ సీగేన పెసూనాన్నుని కూడా వదలక సాధిస్తాడు.. వీడికి ఇంత చిన్న వయసులో ఎంత లొక్కం తెల్సు? ఎవరి దగ్గర ఎలా మెలగాలో తెల్సు. ఎంత అల్లరి చేసినా రాధను గోపాలాన్ని ఏడిపించినా చివరకు బొమ్మ రక్షిస్తుందన్న ధీమా.. బుడుగ్గాడు ఎంతటి అల్లరి వాడు.. ఇంకమందిని సాధించేసాడు. అసలేమైనా వాడు చిన్నవాడా చితకవాడా .. అసలే వాడంతటి వాడు వాడు. ఈ బుడుగులకు ఏం తక్కువ లేదు.. ప్రతి ఇంట్లోను ఉన్నారు.. ఇంకా వస్తూనే ఉంటారు, ఈ వెధవ ఖానా బుడుగులను ఏం అనకండే.. అలా అంటే ఈ మాస్టారు బుడుగుకి భోపం వచ్చేస్తుంది మరి.

బుడుగులకు భోపం వస్తే వాళ్లను రక్షించడానికి వారి వెనుకాల బొమ్మలున్నారు మరి. బుడుగు, ముళ్ళపూడి వెంకటరమణ వ్రాసిన ఒక హాస్య రచన. ముళ్ళపూడి వ్రాతలు, బాపు బొమ్మల ద్వారా హాస్యపూర్వకంగా బుడుగు అనే పిల్లవాని భాష, అల్లరి, ఆలోచనలు, ప్రవర్తన ఈ పుస్తకంలో చెప్పబడ్డాయి. తెలుగు సాహిత్యంలో ఈ తరహా పుస్తకాలలో ప్రసిద్ధమైంది ఇదొక్కటే . బుడుగు పాత్ర సృష్టికి ప్రసిద్ధ ఆంగ్ల కార్టూను డెనిస్ – ది మెనేస్ స్ఫూర్తి అని అంటుంటారు. ఇది ఎంత నిజమో తెలియదు. కాని ముళ్ళపూడి వెంకట రమణను చిన్నప్పుడు "బుడుగు" అని పిలిచేవారట. డెనిస్, బుడుగు పాత్రలలోనూ, వారి పరిజనాలలోనూ సామ్యం ఉన్నదనుకొన్నా బుడుగు పరివారం, ఆలోచనలు, భాష అన్నీ పక్కా తెలుగు వాతావరణమే. ఆలోచించి చూస్తే డెనిస్ కంటే బుడుగు పాత్ర విస్తృతి ఎక్కువ (సమష్టి కుటుంబం కారణంగా కావచ్చును).

బుడుగు సృష్టిలో బాపు పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. పత్రికలో వచ్చిన బుడుగు బొమ్మలే కాకుండా బుడుగు పుస్తకం ఒకో ప్రచురణలో ఒకోలాగా చిత్రిస్తూ క్రొత్తదనం మెయింటెయిన్ చేశాడు. బాపు బొమ్మ వెట్‌సైటులో బుడుగు బొమ్మలు ప్రత్యేకంగా కనిపిస్తాయి.

బుడుగు, బుడుగు కుటుంబం"ఈ బొమ్మ నేను. నా పేరు బుడుగు. ఇంకోపేరు పిడుగు. ... ఇంకో అస్సలుపేరుంది. ఇప్పుడు చెప్పదానికి టైము లేదు. కావలిస్తే మా నాన్నని అడుగు" అని మొదట్లో బుడుగు తనను పరిచయం చేసుకొన్నాడు.

బుడుగు కుటుంబంలో మనుషులు

నాన్న (గోపాళం), అమ్మ (రాధ) : అమ్మా నాన్నా నిర్గుంగా కొట్టరు. కొట్టినా గట్టిగా కొట్టరు. ఉత్తుత్తినే.

బొమ్మ : బుడుగును "హారి పిడుగా" అంటుంది. బుడుగును వెనకేసుకొస్తుంది. బుడుగు ఎన్నడికీ ఏడేళ్ళ చిచ్చరపిడుగు గానే పాఠకుల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయాడు. ఆ పాత్రను అద్భుతంగా చిత్రించిన ముళ్ళపూడి వెంకట రమణకి, రమణ భావనలో పుట్టిన బుడుగు ఆకారాన్ని అత్యంత ఆకర్షణీయంగా మన కళ్ళముందు ఉంచిన బాపుకి నార్థకత. మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి మహనీయుడు "నేను– నా కతలు" అనే పుస్తకం పరిచయంలో బుడుగు భాషను అనుకరించాడు. ఇది బుడుగు వంటి చిరంజీవికి, ఆ చిరంజీవిని సృష్టించిన సాహితీ చిరంజీవికి లభించిన అరుదైన అక్షరాశీర్వచనం. ఆయనంతటివారు బుడగును అనుకరించారంటే అది వాత్సల్యంతో కాగితం మీద పెట్టిన దీవెన అని ఆరుద్ర అన్నారు.

మాజీ ఎమ్మెల్యే పూడి మంగపతి దుర్మరణం

కెకోటపాడు, వార్తావళి, సెప్టెంబర్ 16 : మాజీ ఎమ్మెల్యే పూడిమంగపతి రావు ఆనారోగ్యముతో మరణించారు మండలములో, మెడిచర్ల గ్రామానికి చెందిన ఈయన జిల్లాలోనే నిజాయితి గల రాజకీయ నాయకుడుగా గుర్తింపు పోందారు, వైఎస్ రాజశేఖరేడ్డి హయాంలో విదుజనగరము జిల్లాలోని ఉత్తారాపల్లి నియోజకవర్గమునుండి గెలుపోందారు మాజీ ఎమ్మెల్యే కోళ్ళ అప్పలనాయిడను మొదటిసారిగా మంగపతి ఓడించారు, మంగపతి తండ్రి పూడి అప్పలనాయిడు మండలనికి సురిర్ధాంగా పరియమున్న వ్యక్తిగా పేరుపోందారు అప్పలనాయిడు సమితి, మండల వ్యవస్థలు రాపడాకి విశేస కృసిచేసారు మండల అద్యక్షుడుగా మంగపతితోపాటు ,తండ్రి అప్పనాయిడు, తల్లి నారాయణమ్మ పదవులు నిర్వహించా చారు. గతఎన్నికల్లో దేశముపార్టీ తరుపున టిక్కట్టు ఆశించారు, అంతకముందు వైసిపీనుండి ఎమ్మెల్యే టిక్కట్టుకు ప్రయత్నించారు మంగపతి మరణముతో మండలములో రాజకీయ శూన్యత ఎర్పడింది మండపతి తన వారసుడుగా కోరుకున్న తయారుచేసేలోపే అకస్మరణము పోందారు.

ఆర్వో ఎఫ్ ఆర్ భూములు పరిశీలించిన పి.ఓ

దుంబ్రిగుడ, వార్తావళి, సెప్టెంబర్ 16 : అటవి హక్కు పత్రాలు పంపిణీకి అవసరమైన భూమి సర్వేను పక్కాగా నిర్వహించాలని సమీకృత గిరిజనాభివృద్ధి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డా.వెంకటేశ్వర్ సలిజామల పరిశీలించారు. బుధవారం కించుమండ పంచాయతీ కోసమగుడ గ్రామపరిధిలోని కొండపై గిరిజనులు సాగుచేస్తున్న భూములను పరిశీలించారు. మండలంలో చేసిన సర్వే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.గిరిజన రైతుల సాగులో ఉన్నభూములను సక్రమంగా నమోదు చేయాలని చెప్పారు. 216 కుటుంబాల అర్హులను గుర్తించామని రెవెన్యూ అధికారులు వివరించారు. 127మంది అటవీ భూములు సాగుచేస్తున్నారని చెప్పారు.29 కుటుంబాలకు భూములు లేవన్నారు. ల్యాండ్ సర్వే వేగంగాపూర్తి చేయాలని పి.ఓ. ఆదేశించారు. అనంతరం కురిడి గ్రామంలో రూ 42లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గ్రామ సచివాలయంలో రూ.22 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రైతుభరోసా కేంద్రం నిర్మాణపు పనులు తనిఖీ చేశారు. ఆతరువాత అరకులో నిర్మిస్తున్న గ్రామ సచివాలయం పనులను తనిఖీ చేసి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆరకులో వై ఎస్సార్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణాల్లో నాణ్యతలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కెజయప్రకాశ్ రెడ్డి, గిరిజన సంక్షేమశాఖ ఈ ఈ జి.మురళి,ఏ ఈ ఈ యద కిషోర్,ఎం. పిడివో ఛాయ సుధ, డిటి.విఆర్వో తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో మీటర్ రీడింగ్ తీయాలి



అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 16 :విద్యుత్ మీటర్లు రీడింగ్ లేటుగా తీయడం వలన దళితులు సబ్సిడీ కోల్పోతున్నారు. ఈరోజు బీసీ ఫెడరేషన్ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు విల్లూరి పైదారావు గారి ఇంట్లో , విద్యుత్ మీటర్ రీడింగ్ లేటుగా నమోదు చేయడం వలన వినియోగదారులు పడుతున్న ఇబ్బందులపై ప్రజాసంఘాల ఐక్యవేదిక సమావేశం జరిగిందిఅని ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బొట్టా చిన్నియాదవ్ తెలిపారు, ఈ సమావేశంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు విల్లూరి పైదారావు గారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై స్ జగన్ మోహన్ రెడ్డి గారు ,దళితులకు కరెంట్ బిల్లులు నెలకు 200 యూనిట్లలోపు రీడింగ్ వచ్చిన వారికి 24. 7 .2019. జీవో నెంబర్ 91 ప్రకారం కరెంట్ బిల్లులు కట్టవలసిన అవసరం లేదని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని కానీ రీడింగ్ తీసే సమయం రెండు రోజులు పెరగడం వలన దళితులకు వచ్చే సబ్సిడీ కోల్పోయి వారి బిల్లులు కట్టవలసి వస్తుందని దీనిపై విద్యుత్ అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు , నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పారావు గారు మాట్లాడుతూ ,విద్యుత్ మీటర్ ల రీడింగ్ నిర్ణీత గడువులోపు కాకుండా రెండు రోజులు తర్వాత రీడింగ్ తీయడం వలన విద్యుత్ స్లాబ్ రేటు పెరిగి అదనపు భారం పడటం వలన ఎక్కువ మొత్తం కట్టవలసి వస్తుందని, విద్యుత్ వినియోగదారులు అందరూ ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యుత్ అధికారులు, దృష్టిపెట్టి నిర్ణీత సమయం లోపు మీటర్ల రీడింగ్ నమోదు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు, ఈ సమావేశంలో , దళిత సంఘం నాయకులు మట్టా కుమార్, అంబేద్కర్ సేవా సమితి జిల్లా కోఆర్డినేటర్ బండి అప్పారావు, ఎస్సీ సంఘం నాయకులు సారిక సన్యాసిరావు తదితరులు మాట్లాడారు.

దుర్గగుడి వెండిరథం సింహాలు మాయం ఘటన..

ప్రతిపక్షాలు ఫైర్, విచారణ కమిటీ వేస్తామన్న మంత్రి

అంతర్వేదిలో రథం దగ్గం ఘటన మరిచిపోకముందే మరో ప్రసిద్ధ అమ్మవారి దేవాలయంలో దారుణం జరిగింది .విజయవాడ కనకదుర్గ అమ్మవారి గుడిలో, అమ్మవారి వెండి రథంలో మూడు సింహాలు చోరికి గురయ్యాయి అన్న వార్త ప్రస్తుతం కలకలంగా మారింది. అయితే అలాంటిదేమీ జరగలేదని చెబుతున్నారు దుర్గ ఆలయ ఈవో సురేష్ బాబు. అయితే ఈ ఘటనపై విచారణకు కమిటీ వేస్తామని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు . ఆర్టీసీ బస్సులపై తెలంగాణ కొత్త కొర్రీలు- విజయవాడ, కర్నూలు వరకే బస్సులు- రేపు మరో భేటీ.. ఘటనపై కమిటీ వేస్తాం .. ఎప్పుడు జరిగిందో తేలుస్తామన్న మంత్రి విజయవాడ దుర్గ గుడి వెండి రథంలో మూడు సింహాలు మాయం ఘటనపై దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ స్పందించారు. రథానికి భద్రత కల్పించే చర్యల్లో భాగంగా అధికారులు దానిపై కప్పిన టార్పాలిన్ సు తొలగించి చూసే సమయంలో దానిపై మూడు సింహాలు కనిపించలేదని, అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు రథాన్ని ఉపయోగించ లేదని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ఘటన జరిగిందో, లేక ఇప్పుడు జరిగిందో విచారణలో తేలుతుందని పేర్కొన్న మంత్రి ఘటనపై కమిటీ వేస్తామని పేర్కొన్నారు. %ఱూశీఎవతీవ.ఎ =బఎఱఎశీఅ ూతీశీయఎషీ% సెక్యూరిటీ ఏజెన్సీ భద్రతలోపంగా తేలితే చర్యలు సెక్యూరిటీ ఏజెన్సీ కి దేవాలయ భద్రతను అప్పగించామని, సెక్యూరిటీ ఏజెన్సీ భద్రతా లోపం తేలితే దానిపై చర్యలు తీసుకుంటామని వెల్లంపల్లి శ్రీనివాస్ తెలిపారు. ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. అంతర్వేది ఘటన తరువాత అన్ని దేవాలయాల్లోని భద్రత చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంత్రి వెల్లంపల్లి మాటలు గత ప్రభుత్వ హయాంలో మాయమై ఉండొచ్చు అన్న అనుమానం కలిగేలా ఉందటం గమనార్హం . దుర్గమ్మ భక్తులలో కలకలంగా మారిన మూడు సింహాలు మాయం ఘటన అమ్మవారి వెండి రథానికి ఉండవలసిన నాలుగు వెండి సింహాలలో ఒకటి మాత్రమే మిగిలి ఉండటం, ఇక ఆ విషయాన్ని ఇన్ని రోజుల పాటు బయటకు రాకుండా జాగ్రత్త పడటం ప్రస్తుతం ఏపీ లో చర్చనీయాంశంగా మారింది. హిందూ దేవాలయాలపై దాడులు పెరిగాయిని హిందూ సంఘాలు మండిపడుతున్న తరుణంలో ఈ వార్త వెలుగులోకి రావటం మరింత ఆగ్రహం తెప్పిస్తుంది. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం దుర్గమ్మ భక్తులలో పెద్ద కలకలంగా మారిన ఈ ఘటనపై దుర్గ గుడి ఈవో సురేష్ బాబు విచారణ తర్వాతే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు .రికార్డులు పరిశీలన కోసం మూడు రోజుల సమయం కావాలని ఈవో తెలిపారు. అయితే ప్రతిపక్ష పార్టీలు దీనిపై విమర్శలు గుప్పిస్తున్నాయి. రికార్డుల పరిశీలన కు మూడు రోజుల సమయం దీనికంటూ ప్రశ్నిస్తున్నాయి. హిందూ సంఘాలు ఈ ఘటనపై మండిపడుతున్నాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులను ఆదుకోవాలి

అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 16 : వికలాంగుల హక్కులకోసం పోరాటాలకు సిద్ధం కావాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బుగిడి నూక అప్పారావు పిలుపునిచ్చారు. ఈరోజు అనగా బుధవారము అనకాపల్లి లో గల దొడ్డి రామునాయుడు భవనంలో వికలాంగుల సమావేశంలో బుగిడి నూక అప్పారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కొరోనా కష్టకాలంలో 20 లక్షల కోట్లు కేంద్రము నిధులు ప్రకటించిన వికలాంగు లకు చిన్నపాటి సహాయం కూడా అందించ కపోవడం కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు అలాగే రాష్ట్ర లో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం నారా లో అనేక పథకాలు ప్రవేశ పెట్టిన వికలాంగులకు అవకాశం కల్పించకపోవడం వికలాంగులను చాలా చిన్న చూపుగా చూస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ వికలాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ క్రింది కోర్కెలను చేర్చాలని రానున్న రోజుల్లో వికలాంగుల అందరూ పోరాటలకు సిద్ధం కావాలని వికలాంగులకు బుగిడి నూక అప్పారావు పిలిపించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు ఏ బాలకృష్ణ మాట్లాడుతూ పోరాటాల వల్లే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు వికలాంగుల డిమాండ్ (1) వికలాంగులకు ప్రత్యేక రేషన్ కార్డులు మంజూరు చేసి 35 కేజీల బియ్యం ఇతర సరుకులను ఉచితంగా ఇవ్వాలి (2) పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల కు అనుగుణంగా వికలాంగుల పెన్షన్ 5000 రూపాయలు ఇవ్వాలని (3) అంగవివాదికి కేంద్రంల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం నిరుపేద దివ్యాంగులకు అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జి సన్యాసిరావు సూరి అప్పారావు బుద్ధ ధనలక్ష్మి రాపేటి భాస్కరరావు కె రామ రత్నం కింతాడ వరలక్ష్మి. ఓమ్మీ ఈశ్వరమ్మ కే దుర్గా భాస్కర్ రావు కల్లేపల్లి వెంకటరమణ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉపాధ్యాయులను ప్రభుత్వమే ఆదుకోవాలి

టిడిపి విశాఖ అర్బన్ కార్యదర్శి బి.యస్.ఎమ్.కె.జోగినాయుడు

యలమంచిలి, వార్తావళి, సెప్టెంబర్ 16 : కరోనా విజృంభించిన తరుణంలో ఒక్కసారిగా రోడ్డునపడ్డ ప్రవేట్ అధ్యాపకులు ఇప్పటికి ప్రవేట్ విద్యా సంస్థలు తెరుచుకొక పోవడం వలన వారి పరిస్థితి ఏమిటో తెలియక అయోమయ పరిస్థితుల్లో ప్రైవేట్ ఉపాధ్యాయులందరూ ఉన్నారని ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యం జీతాలు ఇవ్వకపోవడం వలన వారి కుటుంబ పోషణ కోసం వారికి చేతకాని వృత్తిలోకి దిగి చాల అగచాట్లు పడుతున్నారు. కరోనా చాలామంది జీవితాలను చిన్నభిన్నం చేసింది. ఉర్భోగ,ఉపాధి అవకాశాలను త్రీవంగా దెబ్బతీసింది.ముఖ్యంగా నెలనెల జీతం పై ఆధారపడే వారి జీవితాలను తలకిందులైలా చేసింది అని జోగినాయుడు వాపోయారు.ఈ కోవలో నిలిచే ప్రైవేట్ఉపాధ్యాయులను పరిస్థితి మరి దయనీయుంగా వుంది.కరోనా నేపథ్యంలో గత మార్చి నెలలో మూతపడిన విద్యా సంస్థలు ఇప్పటివరకు తెరుచుకొలేదు.ఈ నెలఖరు వరకు తెరిచే యోచనలో లేదుఅని క్రేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పేసింది.ప్రవేట్ విద్యా సంస్థ యాజమన్యాలు మార్చి,ఎప్రియల్ జీతాలు బాగానే చెల్లించారు.దాని తరువాత కరోనా త్రీవంగా మారిన తరువాత విద్యా సంస్థలు ఎప్పుడు తెరుచుకుంటాయో తెలియని పరిస్థిలు వలన యాజమాన్యం చేతులేత్తేసారు.దీంతో పాఠలు చెప్పడమే తప్పా మరి ఏ వృత్తి తెలియని ప్రవేట్ ఉపాధ్యయులందరు వారి కుటుంబ పోషణ కోసం వారికి చేతకాని వృత్తిలోకి వెళ్ళి నానా కష్టాలు పడుతున్నారు అని ఇది తెలుసుకున్న మన అనకాపల్లి ప్రభు త్వ ఉపాధ్యయులందరు ఒక లక్ష రూపా యాలను వందమంది ఉపాధ్యయులకు 1000 చోప్పున నిత్యవసర వస్తువులు ఇచ్చి వారి ఉదరతను చాటుకున్న ప్రభుత్వ ఉపాధ్యయు లందరకు అభినందనలు తెలియజేస్తూ ఇప్పటికైనా ఈ ప్రవేట్ ఉపాధ్యయులను ప్రభుత్వం వారు అదుకొని వారి జీవితాలకు భోరసా కల్పించాలి అని జోగినాయుడు ప్రభుత్వం వారిని డిమాండ్ చేశారు.

చంద్రబాబుకు బీజేపీ బంపర్ సలహా

మంచి ఛాన్స్ మిస్ కావొద్దంటూ విష్ణు ట్వీట్

ఏపీలో టీడీపీ హయాంలో చోటు చేసుకున్న అమరావతి భూముల దందాపై ఏసీబీ, సీబీడీ, ఈడీ దర్యాప్తు సాగుతోంది. ఇప్పుడు తాజాగా ప్రభుత్వం సీబీఐ విచారణ కూడా కోరుతోంది. అమరావతిలో విపక్ష టీడీపీ అధినేత చంద్రబాబు తాను సీఎంగా ఉండగా.. తన అనుయాయులకు భూములు కట్టబెట్టారని వైసీపీ ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ కేసును సీబీఐకి అప్పగిస్తేనే మంచిదని మరో విపక్షం బీజేపీ అభిప్రాయపడుతోంది. త్వరలో అమరావతిపై సంచలనాలు- టీడీపీ సీబీఐ విచారణ కోరాలి- అంబటి వ్యాఖ్యలు అయితే ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తనంతట తానే సీబీఐ విచారణ కోరాలని బీజేపీ సూచించింది. చంద్రబాబు నాయుడు గారికి ఇది చక్కటి అవకాశం అని ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ట్వీట్ చేశారు. అమరావతి ఇన్‌సైడర్ (ట్రేడింగ్)లో చంద్రబాబుకు సంబంధం లేకపోతే స్వచ్ఛందంగా సీబీఐ విచారణ కోరితే బాబుంటుందని ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో సీబీఐ విచారణ జరిగితే చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటపడొచ్చని, ప్రజల్లో చంద్రబాబు మీద ఉన్న అనుమానాలు కూడా తొలగిపోతాయని విష్ణు సలహా ఇచ్చారు. ఇప్పటికే అమరావతి భూసేకరణలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందన్న వైసీపీ ఆరోపణలపై టీడీపీ మండిపడుతోంది. ఏడాదిన్నరగా ప్రభుత్వం అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌ను నిరూపించలేకపోయిందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే మరోసారి ఈ వ్యవహారాన్ని తెరపైకి తెస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో తోటి విపక్ష పార్టీ బీజేపీ కూడా చంద్రబాబు స్వచ్ఛందంగా సీబీఐ విచారణ కోరాలని సలహా ఇవ్వడంపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు.

శ్రీశైలం ఘంటామఠంలో పురాతన వెండి నాణేలు...

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో అనేక మఠాలు ఉన్నాయి. ఇందులో ప్రత్యేకంగా పంచ మఠాల గురించి చెప్పుకుంటారు. ఈ మఠాల్లో ఒకటైన ఘంటామఠంలో పురాతన వెండి నాణేలు బయటపడ్డాయి. ఈ మఠం ప్రాంగణంలో చిన్న శివాలయ పునరుద్ధరణ పనులు చేస్తుండగా గోడల నుంచి పురాతన తామ్ర శాసనాలు, వెండి నాణేలు బయటపడ్డాయి. మూడు తామ్రపత్రాలు, 245 వెండి నాణేలు లభ్యమైనట్టు అధికారులు తెలిపారు. తామ్రశాసనాలపై నాగరి, కన్నడ లిపితో పాటు, శివలింగానికి రాజు సమున్నరిస్తున్నట్టు, నంది, గోవు చిత్రాలు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న దేవస్థానం ఈవో రామారావు, తహసీల్దారు రాజేంద్రసింగ్, ఎస్ఐ హరిప్రసాద్‌లు ఆలయానికి చేరుకుని వాటిని పరిశీలించారు. వెండినాణేలను 1800-1900 సంవత్సరాల మధ్య బ్రిటిష్ పాలన నాటివిగా అధికారులు గుర్తించారు. తామ్ర పత్రాలకు సంబంధించి మరిన్ని వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 16 : అనకాపల్లి మంగళవారం నెరకు పరిశోధన కేంద్రానికి చెందిన 50 ఎకరాల స్థలాన్ని మెడికల్ కాలేజీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని నిర్ణయాన్ని ఆ సంస్థకు చెందిన కాంట్రాక్టర్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు అనకాపల్లి శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఎన్టీఆర్ ఆసుపత్రికి పక్కనే గల దేవాదాయ శాఖకు చెందిన రాణి గారు పూల తోటలో గల 30 ఎకరాల స్థలంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తే వైద్య విద్యార్థులకు ఇటు రోగులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆసుపత్రి ఎదుట గల స్థలంలో డాక్టర్స్ కి క్వార్టర్స్ నిర్మించి ఎన్టీఆర్ జిల్లా ఆస్పత్రి మరింత అభివృద్ధి చేయవచ్చని రైతు సంఘం నాయకులు ఏ బాలకృష్ణ సూచించారు.అధికార పార్టీ నాయకులకు లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ సంస్థలను ఏర్పాటు చేయాలని గతంలో లో ఇదివరకే ఇదివరకే కాంట్రాక్ట్ బెట్ సోర్సింగ్ కార్మికులు ఆందోళన చేపట్టడం జరిగింది జిల్లా కలెక్టర్ గారి దృష్టికి వీర అభ్యంతరాలను తీసుకు వెళ్లడం జరిగింది గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా పరిశోధన కేంద్రం తరపున అభ్యంతరాలు తెలియజేయడం జరిగింది విజ్ఞత గల ప్రభుత్వం ప్రజల రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఎన్టీఆర్ హాస్పిటల్ పక్కన మెడికల్ కాలేజీ నిర్మించాలని యూనియన్ నాయకులు సంతోష్ వరలక్ష్మి శేఖర్ సందీశ్వర రావు తదితరులు ఈ గేట్ మీటింగ్లో ప్రసంగించడం జరిగింది సూచించారు.

పీజీ, ప్రొఫిషనల్ కోర్సుల పరీక్షల తేదీలు విడుదల

విశాఖపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 16 : ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలో పీజీ, ప్రొఫిషనల్ కోర్సుల పరీక్షల తేదీలను ఖరారు చేసినట్లు పీజీ పరీక్షల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జె.ఆదిలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. సెన్సు కోర్సులకు సెప్టెంబరు 28 నుంచి పరీక్షలు ప్రారంభం అవుతాయని, ఆర్ట్స్ విభాగంలో తొలిదశలో సెప్టెంబరు 28 నుంచి ఆర్ట్స్ విభాగంలో ఆంత్రపాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీషు, ఫైన్ ఆర్ట్స్, హిందీ, సంస్కృతం, యోగా కోర్సులకు, రెండో దశలో అక్టోబరు 7వ తేదీ నుంచి కామర్స్-మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్, చరిత్ర, అర్కియాలజీ, హెచ్‌ఆర్‌ఎం, జర్నలిజం, లైబ్రరీ సైన్స్, సంగీతం, ఫిలాసఫీ, ఫిజికల్ ఎడ్యుకేషన్, పొలిటికల్ సైన్స్-పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, తెలుగు, థియేటర్ ఆర్ట్స్, వుమెన్ స్టడీస్, సోషియాలజీ, హెచ్‌ఆర్‌డి కోర్సులకు పరీక్షలు జరుగుతాయన్నారు. లా పరీక్షలు అక్టోబరు 7 నుంచి, బిఫార్మశీ పరీక్షలు 21 సెప్టెంబరు నుంచి, బిఇడి పరీక్షలు అక్టోబరు 8 నుంచి నిర్వహిస్తారు. పూర్తి వివరాలను ఏయూ వెబ్‌సైట్ నుంచి పొందాలని సూచించారు.

ఆన్లైన్‌లో క్లాసులు ఫెయిల్ అవుతావన్న టీచర్లు ఆత్మహత్య చేసుకొన్న యువతి !

కరోనా మహమ్మారి విజృంభణతో లాక్ డౌన్ అమల్లోకి తీసుకురావడంతో విద్యాసంస్థలు మూతబడ్డాయి. ఆన్ లైన్ పాఠాలు చెబుతున్న కొందరు టీచర్లు విద్యార్థుల మీద ఒత్తిడి తీసుకువచ్చి మీకు పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తాయి జాగ్రత్త అంటూ భయపెడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. 10వ తరగతి చదువుతున్న అమ్మాయి ఆన్ లైన్ పాఠాలు అర్థంకాక సతమతం అయ్యింది. ఎక్కడ ఫెయిల్ అవుతానో అని బయపడి ఆత్మహత్య చేసుకుంది. అయితే ఆ అమ్మాయి ఓ సందర్భంలో స్టేజ్ పై మాట్లాడి సీఎం చేతనే శభాష్ అనిపించుకున్న విద్యార్థి కావడం గమనార్హం. మొత్తంగా ఆన్లైన్ క్లాసుల దెబ్బకి మరో ప్రాణం గాల్లో కలిసిపోయింది. వివరాల్లోకి వెళ్తే .. తమిళనాడులోని శివగంగై సమీపంలోని సెల్లపున్దంలో గ్రామంలో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ సత్యమూర్తి కుమార్తె సుభిక్ష అనే అమ్మాయి మదురైలో 10వ తరగతి చదువుతోంది. కరోనా వైరస్ లాక్ డౌన్ దెబ్బతో మార్చి 25వ తేదీ నుంచి సుభిక్ష చదువుతున్న స్కూల్ మూతపడింది. అప్పటి నుంచి సుభిక్ష ఇంటి దగ్గరే చదువుకుంటున్నది. కరోనా వైరస్ మహమ్మారి దెబ్బ లాక్ డౌన్ కారణంగా సుభిక్ష చదువుతున్న స్కూల్ యాజమాన్యం ఆన్ లైన్ క్లాసులు నిర్వహిస్తున్నది. ఇంటి దగ్గర ఉంటున్న సుభిక్ష కొంత కాలం నుంచి ఆన్ లైన్ లో క్లాసులు వింటుంది. అయితే స్కూల్ టీచర్లు చెబుతున్న ఆన్ లైన్ పాఠాలు అర్థంకాక పోవడంతో సుభిక్ష కొన్నిరోజులు గా ఏం చేయాలో తెలియక సతమతం అవుతుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం ఆన్ లైన్ పాఠాలు చెబుతున్న టీచర్ల తో మాట్లాడిన సుభిక్ష సార్ ఈ పాఠాలు తనకు అర్థం కావడం లేదని చెప్పింది. నువ్వు ఇలాగే ఉంటే 10వ తరగతి పాస్ కావడం చాలా కష్టం అని నీకు పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తాయని చెప్పారని తెలిసింది. దీనితో ఒత్తిడితో మరింత ఆందోళన చెందిన సుభిక్ష రాత్రి తల్లిదండ్రులు నిద్ర పోతున్న సమయం లో ఇంటి లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎంతో తెలివితేటలు ఉన్న సుభిక్ష ఆత్మహత్య చేసుకోవడంతో ఆమె కుటుంబ సభ్యులు సాటి విద్యార్థులు స్థానికుల తో పాటు ప్రభుత్వ పెద్దలు షాక్ అయ్యారు. 2017లో తమిళనాడు ప్రభుత్వం ఎంజీఆర్ శతాబ్ధిత్సవాలు నిర్వహించింది. ఆరోజు ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి ఉప ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వంతో పాటు మంత్రులు ఐఏఎస్ అధికారులు సమక్షంలో బహిరంగ సమావేశంలో ప్రసంగించిన సుభిక్ష తన స్పీచ్ తెలివితేటలతో అందర్ని కట్టిపడేసింది. అలాగే నీట్ రాసే విద్యార్థులు కూడా తమిళనాడులో ఎక్కువమంది ఆత్మహత్యకి పాల్పడుతుండటం అందరిని ఆందోళనకి గురిచేసింది.

(మొదటి పేజీ తరువాయి)

స్ట్రాంగ్ రూముల వద్ద, పరీక్షా కేంద్రాలు, ఓఎంఆర్ ప్రింటింగ్ కేంద్రాలు, పంపిణీ చేసే సమయంలో స్కానింగ్ సెంటర్ వద్ద కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్లు చేశాం. 24 × 7 సిసి కెమెరాల నిఘా, సాయుధులైన భద్రత సిబ్బంది పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూంల నిర్వహణ పుంటుంది. సంబంధిత పరీక్షలకు అవసరమైన ఒఎంఆర్ షీట్లు అన్ని జిల్లాలకు చేరాయి. పరీక్షల నిర్వహింపణలో 77,558 మంది సిబ్బంది పాల్గొంటున్నారు. పరీక్షల నిర్వహణకు జిల్లాస్థాయి అధికారులను సమన్వయం చేయడానికి ఎప్పటికప్పుడు సిఇఒలు, జెడ్ పిపిలు, డిపిఒలు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ లను నిర్వహిస్తున్నాం. పరీక్షా కేంద్రాలకు సరపడినంత సంఖ్యలో బస్సులను ఆర్టీసి ద్వారా నడిచేలా చర్యలు తీసుకుంటున్నాం. మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ...సీఎం శ్రీ వైయస్ జగన్ గారు పల్లెల్లోకే పరిపాలన రావాలని దేశంలోనే నూతనంగా సచివాలయ వ్యవస్థకు ఈ రాష్ట్రంలో శ్రీకారం చుట్టారు. కోవిడ్ నేపథ్యంలోనూ సచివాలయ వ్యవస్థ ప్రజలకు అండగా నిలిచింది. గత ఏడాది సుమారు 1.50లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసింది. ప్రస్తుతం మిగిలిన మరో పదహారు వేల పోస్ట్ల భర్తీ కోసం నిర్వహిస్తున్న పరీక్షలు అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నాం. దీనిపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫెరెన్స్ల ద్వారా సమన్వం చేస్తున్నాం. అభ్యర్థులు ఎటువంటి అపోహలకు గురి కావద్దు. అర్హత వున్న వారికి, ప్రతిభావంతులకే ఉద్యోగాలు వస్తాయి. మధ్యవర్తులు, దళారులు చెప్పే మాటలను విశ్వసించవద్దు. నోటిఫికేషన్లలో పేర్కొన్న అర్హతల ప్రకారమే ఈ ఉద్యోగాలకు పరీక్ష రాసే అవకాశం వుంటుంది. కొన్ని పోస్ట్లకు నిర్దిష్టమైన అర్హతలు లేకపోయినా కొందరు దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే నిర్దిష్టమైన అర్హతలు లేకపోతే వారికి హాల్ టికెట్లు రావు. హార్టికల్చర్, వెటర్నరీ అసిస్టెంట్ పోస్ట్లు ఎక్కువగా వుంటే, అర్హత వున్న వారు తక్కువగా దరఖాస్తు చేసుకున్నారు. అయితే దీని విషయంలో అర్హతలను తగ్గించాలనే డిమాండ్ సరికాదు.

బాబుకు శిక్ష తప్పదు...

(మొదటి పేజీ తరువాయి)

సీఎం ఆదేశాలతో అమరావతి రాజధాని భూకుంభకోణంపై ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిందన్నారు. ఈ కుంభకోణానికి సంబంధించి చంద్రబాబు,ఆతని బినామీలు న్యాయవాదులకు కోట్ల రూపాయల ఫీజులు చెల్లించి 'స్టే'లు తెచ్చుకున్నారని అన్నారు.

బాబుకు శిక్ష తప్పదు...

అవినీతితో డబ్బు సంపాదించడంలో చంద్రబాబు మాస్టర్ అని కొడాలి విమర్శించారు. ఎన్ని కేసుల్లో ఆయన ఎన్ని స్టేలు తెచ్చుకున్నారో ప్రజలందరికీ తెలుసన్నారు. 40ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రతీ వ్యవస్థలో సొంత మనుషులను పెట్టుకుని... వాళ్ల ద్వారా కేసుల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అమరావతి భూకుంభకోణంలో చంద్రబాబు ప్రమేయం ఉందని తేలితే ఆయన మీద కూడా కేసులు పెడుతారని,ప్రజల ముందే శిక్ష వేస్తారని అన్నారు. ప్రస్తుతం ఇంట్లో ఉంటూనే చంద్రబాబు జైలు జీవితం గడుపుతున్నారని విమర్శించారు. కోర్టుల నుంచి తప్పించుకోవచ్చునేమో గానీ... చంద్రబాబుకు ప్రజల నుంచి శిక్ష తప్పదన్నారు.

ఇటు అమరావతి కేసు... అటు ఫైబర్ గ్రిడ్ అవినీతి...?

అమరావతి రాజధాని భూకుంభకోణంపై ఏసీబీ మంగళవారం(సెప్టెంబర్ 15) కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అమరావతిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్‌పై పూర్తి స్థాయి దర్యాప్తుకు సిద్ధమవుతున్న ఏసీబీ... ఇప్పటికే పలు కీలక ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఫైబర్ గ్రిడ్,చంద్రన్న కానుకల పేరుతో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరిపించాలని కేబినెట్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ రెండింటిపై సీబీఐ దర్యాప్తుకు కేంద్రం నుంచి తక్షణ స్పందన వచ్చేలా ఒత్తిడి తేవాలని పార్టీ ఎంపీలను జగన్ ఆదేశించారు. కాబట్టి మున్ముందు ఈ రెండు కేసులు కూడా చంద్రబాబును వెంటాడుతాయనడంలో సందేహం లేదు.

కరోనా సంక్షోభంలో పలావ్ వండిన మోడీ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

21 రోజుల్లోనే కరోనా వైరస్ పై విజయం సాధిస్తామని మోడీ సర్కార్ వీరాలు పలికిందని మండిపడ్డారు. ఆరోగ్య సేతు యాప్ కు కేంద్రప్రభుత్వం బ్రాండ్ అంబాసిడర్ గా మారిందని ఎద్దేవా చేశారు. ఆరోగ్యసేతు యాప్తో దేశ ప్రజలకు కరోనా నుంచి భద్రత కల్పించామని చెప్పడం అబద్ధం అని కరోనా వైరస్ వ్యాప్తి చెందడాన్ని నివారించడానికి అమలు చేసిన లాక్డౌన్ వల్ల తలెత్తిన సంక్షోభాన్ని నివారించడానికి 20 లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీని ప్రకటించిందని అది ఎవరికి చెరందో ఇప్పటికీ అర్థం కావట్లేదని రాహుల్ గాంధీ అన్నారు. లఢక్ సమీపంలోని వాస్తవాధీన రేఖ వద్ద ఎలాంటి చొరబాట్లూ చోటు చేసుకోలేదంటూ అబద్ధాలను పండి వార్చిందని మండిపడ్డారు. రాజకీయ వార్తల కోసం సరిహద్దుల్లో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయంటూ దేశ ప్రజలకు మాయమాటలు చెప్పిందని ధ్వజమెత్తారు. కరోనా సంక్షోభ సమయంలోనూ అవకాశవాద రాజకీయాలను మోడీ ప్రభుత్వం వెదుక్కుందని విమర్శించారు. కరోనా ఆపదలో పీఎం కేర్స్ రూపంలో మోడీ ప్రభుత్వం తన అవసరాలను తీర్చుకుందని అన్నారు. పీఎం కేర్స్ నిధుల మంజూరులో అవకతవకలు అవినీతి చోటు చేసుకుందనే విషయాన్ని రాహుల్ గాంధీ పరోక్షంగా విమర్శలు చేశారు.

32 ఏళ్లుగా నడుస్తూనే ఉన్నాడు.. కారణం ఇదే!

నడక ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తుందని వైద్యులు మొత్తు కుంటున్నా.. వారి సూచనలు పాటించేవారు కొందరే. ఏదో ఒక సమస్య వచ్చి వైద్యుడి దగ్గరికి పరిగెత్తుకెళ్లేంత వరకు వాకింగ్ గురించి గుర్తుకు రాదు. తీరికలేని జీవన విధానంతో తగిన వ్యాయామం లేక శరీర నియంత్రణ లేకుండా పోతోంది. జనం బీపీ షుగర్ స్థూలకాయం లాంటి రుగ్మతల బారిన పడుతున్నారు. నడక దేహదారుఢ్యాన్ని పెంపొం దిస్తుంది. అధిక బరువును కొరెస్ట్రాల్లు తగ్గిస్తుంది. గుండెజబ్బులు మధుమేహం క్యాన్సర్ మానసిక ఒత్తిడి రక్తపోటు స్థూలకాయం కొవ్వును తగ్గించి జీవితి కాలాన్ని పెంచుకోవచ్చు.

అమెరికాకు చెందిన బ్రాడ్ అనే వ్యక్తికి డయాబెటిస్ గుండె సమస్యలు రాగా వాకింగ్ చేయాలని సూచించారు. దీంతో ఆయన 32 ఏళ్లుగా నడుస్తూనే ఉన్నారు. ఆయన నడక భూమి చుట్టు కొలతతో సమానం అంట. మసాచు సెట్స్ కు చెందిన బ్రాడ్‌కి ప్రస్తుతం 88 ఏళ్లు. ఆయనకు 56 ఏళ్ల వయసులో డయాబెటిస్ గుండెకు సంబంధించి సమస్యలు రాగా చికిత్స కోసం వైద్యుడిని సంప్రదించారు. ఎంత నడిస్తే అంత మేలని వైద్యుడు సూచించడంతో బ్రాడ్ అప్పటి నుంచి రోజూ వాకింగ్ చేయడం మొదలు పెట్టారు. రోజూ ఎంత నడిచేది లెక్కేసుకుంటూ వస్తున్నారు. ఆయన రోజువారీ నడక ప్రారంభమై 32 ఏళ్లు గడిచాయి. త్వరలో ఆయన 24 901 మైళ్లు(40 075 కిలోమీటర్లు) నడకను పూర్తి చేయనున్నారు. ఇది భూమి చుట్టు కొలతతో సమానం. అక్టోబర్ 3న బ్రాడ్ తన మైలు రాయిని చేరుకోనున్నారు. ఆయన నడక గురించి విన్నవారు ఆశ్చర్య పోతున్నారు.

విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ జన్మదిన వేడుకలు లా సన్స్ బే కోలనీ పార్టీ ఆఫీసులో అత్యంత ఘనంగా నిర్వహించారు.ప్రముఖ ఆడిటర్ జి వెంకటేశ్వరరావు (జీవీ) క్రెడాయ్ చైర్మన్ వీలాకోటేశ్వరరావు,అధ్యక్షులు (శ్రీనివాసరావు,క్రెడాయ్ సభ్యులు,ఎంవీవీ అభిమానులు,పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ వేడుకలకు హాజరై ఎంవీవీ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు.

-వార్తావళి, విశాఖపట్నం

బాలీవుడ్ ఎప్పటికీ అత్యున్నత స్థాయిలోనే ఉంటుంది: హేమమాలిని

బాలీవుడ్ ఎప్పటికీ అత్యున్నత స్థాయిలోనే ఉంటుందని హేమమాలిని అన్నారు. తనకున్న పేరు, ఖ్యాతి, గౌరవం, హోదా ఇవన్నీ సినీ పరిశ్రమ నుంచే వచ్చాయని చెప్పారు. అలాంటి ఇండస్ట్రీపై ఈరోజు ఇలాంటి విమర్శలు రావడం చాలా బాధిస్తోందని చెప్పారు. అందరికీ తాను ఒక విషయాన్ని చెప్పాలనుకుంటున్నానని... బాలీవుడ్ అనేది ఒక క్రియేటివ్ ప్రపంచమని... ఒక అందమైన ప్రదేశమని అన్నారు. అలాంటి బాలీవుడ్ గురించి ప్రజలు చెడుగా మాట్లాడుకోవడం బాధను కలిగిస్తోందని చెప్పారు. దేనిమీదైనా మచ్చ పడినప్పుడు దాన్ని కడిగేస్తే పోతుందని... ఇప్పుడు బాలీవుడ్ మీద పడిన మచ్చ కూడా కొన్ని రోజుల తర్వాత పోతుందని అన్నారు.

బియ్యం కార్డుల పంపిణీ

విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 16: నేడు మన 41వ వార్డు వైకాప కార్పొరేటరు అభ్యర్థి శ్రీమతి యాంద్రపు ఫాతిమారాణి గారు వార్డులో పర్యటించి 318 సచివాలయమునకు చెందిన స్టీవరుగురుతు వీధిలో వార్డు పరిపాలనా కార్యదర్శి శ్రీ అలీ గారి నేతృత్వంలో 120 బియ్యం కార్డులను పంపిణీ చేసి యున్నారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్లు కె.లక్ష్మి,శ్రావణి,జయలక్ష్మి,బండి శైలజ,తాడి కరుణ, గౌతమ్‌లు పాల్గొన్నారు.

బెయిల్ పిటిషన్ తిరస్కరణ

పెందుర్తి, వార్తావళి, సెప్టెంబర్ 16: పెందుర్తి దళిత యువకుడు శిరోముండనం కేసులో నిందితుడు నూతన్ కుమార్ నాయుడుతో పాటు ఆయన భార్య ప్రియ మాధురితో సహా మరికొందరు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ని న్యాయస్థానం తిరస్కరించింది. నగరంలోని ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి వెంకట నాగేశ్వరరావు మంగళవారం తీర్పు నిచ్చారు. వాదనలు విన్న న్యాయమూర్తి కేసు ప్రాథమిక స్థాయిలో ఉన్నందున బెయిలు మంజూరు సాధ్యం కాదన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలాది శ్రీనివాస తమ వాదనలు వినిపించారు. కాగా, పసిపిల్లలను విక్రయించిన కేసులో సృష్టి ఆస్పత్రి వైద్యులకు న్యాయస్థానం బెయిల్ నిరాకరించింది.

అధ్వాన్నంగా ట్రాన్స్‌జెండర్ల పరిస్థితి

విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 16: సమాజ వివక్షకు గురవుతూ జీవితాంతం ఒంటరిగా జీవించే ట్రాన్స్‌జెండర్ల పరిస్థితి మరీ అధ్వాన్నం. అటువంటి వారికి రైస్ కార్డులు మంజూరు చేసి అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో వారిని గుర్తించే బాధ్యతను అధికారులు వలంటీర్లకు అప్పగించారు. తమ పరిధిలో కార్డులు లేని అనాథలు, ట్రాన్స్‌జెండర్లు, పిల్లలు లేని వితంతువులు, ఇల్లులేని వారిని గుర్తించాలి. అలా గుర్తించిన వారు గ్రామ/వార్డు సచివాలయాల్లో రైస్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి. సాధారణ రైస్ కార్డు మారిదింగోనే ఆరు అంశాల ప్రాతిపదికన అర్హత ఉంటే చాలు. వీరికి కూడా పది రోజుల్లోనే కొత్త రైస్ కార్డులను మంజూరు చేస్తారు.

పర్యాటకుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కోచ్‌ల ఏర్పాటు

అరకు, వార్తావళి, సెప్టెంబర్ 16:పర్యాటకుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని విశాఖ-అరకు రైలుకు మరో అయిదు "విస్టాడోమ్" కోచ్‌లను ఏర్పాటు చేయాలని విజయసాయి రెడ్డి చేసిన విజ్ఞప్తిపై రైల్వే మంత్రి పియూష్ గోయల్ స్పందిస్తూ ఆయనకు లేఖ రాశారు. ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం అరకు రైలుకు మరిన్ని "విస్టాడోమ్" కోచ్‌లను జతచేయాలని రైల్వే శాఖ నిర్ణయించినట్లు గోయల్ తెలిపారు. ప్రస్తుతం "విస్టా డోమ్" కోచ్‌లు తయారీలో ఉన్నాయని, అవి అందుబాటులోకి రాగానే పర్యాటకుల నుంచి ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా మరిన్ని విస్టాడోమ్ కోచ్‌లను విశాఖ-అరకు రైలు మార్గంలో ప్రవేశపెడతామని రైల్వే మంత్రి తన లేఖలో పేర్కొన్నారు.

ఎంవివి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 16: ఎంవీవీ సత్యనారాయణ పుట్టిన రోజు సందర్భంగా మన 29 వ వార్డ్ వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణరావు గారి ఆధ్వర్యంలో వార్డ్ పెద్దలు ,వైస్సార్సీపీ లీడర్స్ ,కార్యకర్తలు అందరిని పిలిచి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిపించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నాయకులు ప్రకృతి చిన్నారావు గారు, గోలగని రవీశ్వరావు గారు, కొయ్య చిన్ని గారు, వెంకటరావు రావు గారు, తిరుమలరావు గారు, చెల్లు నాయుడు గారు,. బుల్లెట్ రవి గారు. సారిపిల్లి వెంకటరమణ గారు, .పీతల సింహాచలం గారు, బీచ్ రమణ గారు, కిలాని వెంకటేష్ గారు, బి.గోవింద్ గారు, కండిపిల్లి సతీష్ గారు ,చోలంగి శేఖర్ గారు, వార్డ్ మహిళ నాయకులు పల్లా రాధ లక్ష్మి గారు,అరుగుల రాజు గారు,మూర్తి గారు, బీచ్ రాజు గారు,ఉమ మహేష్ గారు ,ముపర్తి శేఖర్ గారు,ఆర్.పి లు,కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

ప్రకృతి చికిత్సాలయం ఆధ్వర్యంలో సేవ-సప్తాహము

విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 16: భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 70 వ జన్మ దినోత్సవము సందర్భంగా భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ శ్రీ గాయత్రి వెల్నేర్ కల్చరల్ యూత్ అకాడమీ యొక్క నిర్వహణలో ప్రకృతి చికిత్సాలయం ఆధ్వ ర్యంలో సేవసప్తాహ 3 వ రోజు నేవర్ క్యూర్ ఆస్పత్రిలో పేద మహిళలకు పంపిణీ కార్యక్రమము ఈరోజు జరిగినది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర బీజేపీ అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి ముందుగా స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ శ్రీ రూపాకుల సుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ గారి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమము జరిగింది. ప్రధాని మోడీ నేతృత్వంలో భారతావని అనేక రంగాలలో అభివృద్ధి చెందుతుందని ప్రపంచంలోని శక్తివంతమైన దేశముగా గుర్తించబడింది అని ప్రపంచ నేతగా మోడీ గారిని గుర్తించారని పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ఇస్తున్నారని వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి నారాయణి మరియు బిజెపి అధ్యక్షుడు ఎం రవీంద్రారెడ్డి బిజెపి నేతలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవి కుమార్, డాక్టర్ .శ్రీలక్ష్మి , 29వ వార్డు బీజేపీ అధ్యర్థి పల్లా చలపతిరావు, రాంబాబు(నగరం మోర్చా అధ్యక్షుడు), మహేష్, డాక్టర్ లక్ష్మణ్ రావు, పల్లా లక్ష్మి, గిరిజ, రామచంద్రరావు బాలాజీ, సూరినారాయణ, గేదెల శ్రీహరి, మంగా, రమణ,రాము, కొండమ్మ వంశీ కృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 16: శ్రీ వైస్ జగన్మోహన్ రెడ్డి గారికి ,ద్వారకా మహిళలు అందరూ కలిసి పాలాభిషేకం చేశారు...అనంతరం ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గురుంచి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణ రావు గారు, ప్రకృతి చిన్నారావు గారు,గోలగని రవీశ్వరావు గారు,వెంకటరావు రావు గారు,తిరుమలరావు గారు,చెల్లు నాయుడు గారు,. బుల్లెట్ రవి గారు. సారిపిల్లి వెంకటరమణ గారు,.పీతల సింహాచలం గారు,బీచ్ రమణ గారు,,కిలాని వెంకటేష్ గారు,కండిపిల్లి సతీష్ గారు ,చోలంగి శేఖర్ గారు, వార్డ్ మహిళ నాయకులు పల్లా రాధ లక్ష్మి గారు,అరుగుల రాజు గారు,మూర్తి గారు, బీచ్ రాజు, ఉమ మహేష్ , ముపర్తి శేఖర్ గారు,ఆర్.పి లు,కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



39వ వార్డులో.. 'వైస్సార్ ఆసరా' వారోత్సవాల్లో భాగంగా స్థానిక 39వ వార్డు వైస్సార్సీపీ వార్డు అభ్యర్థి, జోన్ 3 టి ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు కొల్లి సింహాచలం అధ్వర్యంలో బుధవారం వార్డు పరిధి కోటవీధి జంక్షన్లో వున్న వైసీపీ కార్యాలయం ఎదుట సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న స్వయం సహాయక సంఘాల(ఎస్ హెచ్ జి) సభ్యులు జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొల్లి సింహాచలం మాట్లాడుతూ, సీఎం జగన్ ప్రజాకర్షణ పథకాలను ప్రవేశపెట్టడం ద్వారా అందరు గుండెల్లో నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుల పెద్ద కదిరి అప్పారావులి గారు, వై ఎస్ ఆర్ సి పి వర్కింగ్ ప్రెసిడెంట్‌ముత్తు నల్ల బాబు గారు,, ముత్తు సోమ గారు, ఇలా రాజు, మైనార్టీ నాయకులు ముజీబ్ ఖాన్, సి మెన్ శ్రీను, రామౌలా సత్య, అప్పర్ ఖాన్, బాబ్జి గారు,హిరా, కమల్, మత్స్యకార నాయకులు కృష్ణ, వెంకట్ గారు, బుఖారి ఖాన్, విజయ్, సీమెన్‌లి భాష, ఇబ్రహీం, యూసఫ్, ఇక్బాల్, హమీద్, ,మణికుమార్, హరి, వరహాలురావు, గణేష్, వేణు, అచ్చన్న, నల్ల బంగారి, బంగారి, అమ్మోరు, దూడ తాతారావు,అప్పన్న, సకల సూరి, బంగారి, రామకృష్ణ, మంగరాజు, బిరాంబాబు, బుజ్జి, నూకరత్నం, కదిరి చిన్న అప్పారావు, నూకరత్నంలి సన్యాసిరావు, కదిరి ఎల్లాజీ, సతీష్, అమర్నాథ్,మొల్లి అప్పారావు, తాతబాబు, సోమేశ్, నర్సింగ్, నర్సింగ్ రావు,కృష్ణ, సాయి, వెంకటేష్, క్రాంతి, అది, అనిల్, ధనరాజు, రాజేష్, రాజశేఖర్, శివ, సతీష్, వైఎస్సార్ సీపీ మహిళా నాయకులు రమణమ్మ గారు, మాధురి గారు, బుజ్జి గారు, మాలతి వార్డ్‌లో స్థానిక ప్రజలు, మరియు వైఎస్సార్సీపీ కార్యకర్తలు. అనుబంధ సంస్థ నాయకులు, పాల్గొన్నారు.

డ్రైవర్ ఏమాత్రం పసిగట్టకుండా...

కదులుతున్న కంటైనర్ నుంచి 980 మొబైల్ ఫోన్లు చోరీ...

గుంటూరు జిల్లాలో సినీ ఫక్కీలో భారీ చోరీ జరిగింది. బుధవారం(సెప్టెంబర్ 16) మంగళగిరి-గుంటూరు జాతీయ రహదారిపై వెళ్తున్న ఓ కంటైనర్ నుంచి రూ.80లక్షల విలువైన మొబైల్ ఫోన్లు చోరీకి గురయ్యాయి. కంటైనర్ చిత్తూరు జిల్లా శ్రీసిటీ నుంచి కోలికతాకు వెళ్తుండగా ఈ చోరీ జరిగింది. కంటైనర్ నుంచి మొత్తం 980 మొబైల్ ఫోన్లు చోరీకి గురైనట్లు సమాచారం. నిజానికి చోరీ జరిగిన విషయాన్ని కంటైనర్ డ్రైవర్,క్లీనర్ గుర్తించకపోవడం గమనార్హం. కంటైనర్ వెనకాల వెళ్తున్న ఓ వాహనదారుడు కంటైనర్ వెనుక డోర్ తీసి ఉండటాన్ని గమనించి డ్రైవర్‌ను అప్రమత్తం చేశాడు. కొద్ది దూరంలోని కాజా టోల్ గేట్ సమీపంలోకి వెళ్లాక డ్రైవర్ కంటైనర్‌ను రోడ్డుపై నిలిపి కిందకు దిగాడు. వెనక వైపు వెళ్లి చూడగా కంటైనర్ డోర్ తీసి ఉండటం గమనించాడు. అందులో నుంచి భారీ ఎత్తున సెల్‌ఫోన్ల చోరీకి గురైనట్లు గుర్తించాడు. దీంతో క్లీనర్‌తో కలిసి మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేశారు. అనంతరం గుంటూరు అర్బన్ ఎస్పీ అమ్మిరెడ్డి ఆ కంటైనర్ వద్దకు చేరుకుని పరిశీలించారు. దారి దోపిడీ ముఠాయే ఈ చోరీకి పాల్పడి ఉంటుందా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్ ముఠానే ఈ దోపిడీకి పాల్పడవచ్చునన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. త్వరలోనే ముఠాను పట్టుకుంటామని పోలీసులు ధీమా వ్యక్తం చేశారు. కాగా, డ్రైవర్, క్లీనర్ ఏమాత్రం పసిగట్టకుండా కదులుతున్న కంటైనర్ నుంచి దుండగులు మొబైల్ ఫోన్లను ఎలా చోరీ చేశారన్నది ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇది పక్కా దారి దోపిడీలో ఆరితేరినవాళ్ల పనే అన్న అనుమానాలు బలపడుతున్నాయి. విచారణలో అసలు నిజాలు బయటపడే అవకాశం ఉంది.

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006